@vaartanews @mvnewstv
మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
గురువారం 22 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

## 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే

# సహించం

## శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి



- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ - మిగతా3లో

## ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి. రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల - మిగతా3లో



## డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

- 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చడమే మా లక్ష్యం
- ఢిల్లీలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి
- రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపు

## రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

- సీఎం చంద్రబాబు వార్నింగ్
- తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని సీఎం హెచ్చరించారు.
- జనసేన, బీజేపీ నేతలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలి
- క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలి
- మిత్రపక్షాల అధికారిక అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కూడా రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలి



**అమరావతి**

పట్టణ స్థానిక సంస్థల నామినేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును వైఎస్సార్సీపీ వక్రీకరిస్తోందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయం కోసం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్ల వల్ల అభివృద్ధి, సంక్షేమానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాము అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే, జగన్ మాత్రం ఏ ప్రాంతంలో రౌడీలను దించాలనే విధ్వంసరచన చేస్తున్నారన్నారు. స్థానిక పోరుకు ప్రచారాన్ని ఉద్ధృతం - మిగతా3లో

## వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం

- ఈనెల 26న కేఆర్ఎంబీ సమావేశం
- ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశం
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించి వచ్చే వారంలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు సమావేశం కానున్నాయి.




**హైదరాబాద్**

తెలుగు రాష్ట్రాల నీటి అంశాలకు సంబంధించి వచ్చే వారం రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాల వాటాకు సంబంధించి ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు, పోలవరం, టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు సహా ఇతర అంశాలు - మిగతా3లో




## ఆందోళనలు హింసకు దారితీస్తాయి

- సీజేపీ నేతల కేసు విచారణలో ప్రశాంత్ అల్లర్లను ప్రస్తావించిన హైకోర్టు
- ఢిల్లీ హైకోర్టులో సౌరవ్ దాస్, ఆశు తోష్ రాంకాకు ఊరట లభించలేదు
- ప్రత్యామ్నాయ న్యాయ మార్గాన్ని ఆశ్రయించాలని హైకోర్టు సూచించింది.

## ఢిల్లీలో మళ్లీ వాయు కాలుష్యం



- అమల్లోకి వచ్చిన గ్రాప్ స్టేజ్1 ఆంక్షలు
- కాలుష్య నియంత్రణ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు
- ఢిల్లీ-ఎన్‌సీఆర్ అంతటా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ) తొలి దశ అమలు చేశారు.

# దిల్లీలో మళ్లీ వాయు కాలుష్యం

దేశ రాజధాని దిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం మరోసారి ఆందోళన కలిగిస్తోంది. గాలి నాణ్యత సూచీ దిగజారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కాలుష్య నియంత్రణ చర్యలను వేగవంతం చేసేందుకు దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ) స్టేజ్-1ను తక్షణమే అమలు చేస్తున్నట్లు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) బుధవారం ప్రకటించింది. రానున్న రోజుల్లోనూ గాలి నాణ్యత ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.



### ఒక్కరోజులోనే పెరిగిన కాలుష్యం

దిల్లీలో అక్టోబర్ 20న వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 179గా నమోదైంది. ఇది 'మోస్తరు' కేటగిరీ పరిధిలోకి వస్తుంది. అయితే అక్టోబర్ 21న మధ్యాహ్నం 2 గంటలకు ఈ సూచీ 244కు చేరింది. దీంతో గాలి నాణ్యత 'పూర్' కేటగిరీలోకి వెళ్లింది. ఒక్కరోజు వ్యవధిలోనే కాలుష్య స్థాయిలు గణనీయంగా పెరగడం అధికారులను అప్రమత్తం చేసింది. భారత వాతావరణ విభాగం (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ (ఐఐటీఎం) అంచనాల ప్రకారం, రానున్న రోజుల్లోనూ దిల్లీలో గాలి నాణ్యత 'పూర్' కేటగిరీలో కొనసాగే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితిని సమీక్షించిన, భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు కాలుష్యాన్ని మరింత పెరగకుండా నిరోధించేందుకు తొలి దశ చర్యలను అమలు చేయాలని నిర్ణయించింది.

### జీఆర్‌ఏపీ స్టేజ్-1 ఎందుకు?

వాయు కాలుష్యం పెరుగుతున్నప్పుడు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి దశలవారీగా చర్యలు చేపట్టే విధానమే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్. గాలి నాణ్యత ఆధారంగా వివిధ దశల్లో నియంత్రణ చర్యలను అమలు చేస్తారు. ప్రస్తుతం దిల్లీలో ఏక్యూఐ 244కు చేరడంతో తొలి దశను అమల్లోకి తీసుకొచ్చారు. ఈ నిర్ణయం దిల్లీకి మాత్రమే పరిమితం కాకుండా మొత్తం జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలో వర్తిస్తుందని సీఏక్యూఎం స్పష్టం చేసింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, అమలు చేసే ఇతర విభాగాలు తమ పరిధిలోని చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించింది. ఇప్పటికే అమల్లో ఉన్న కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించింది. గాలి నాణ్యత మరింత దిగజారకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపింది. పౌరులు కూడా జీఆర్‌ఏపీ స్టేజ్-1లో సూచించిన మార్గదర్శకాలను పాటించాలని కోరింది.

### పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం

దిల్లీతో పాటు ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యతను అధికారులు నిరంతరం గమనిస్తారని సీఏక్యూఎం తెలిపింది. వాయు కాలుష్య స్థాయిలు, వాతావరణ శాఖలు వెల్లడించే భవిష్యత్ అంచనాలను బట్టి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. అవసరాన్ని బట్టి అదనపు చర్యలపై సమీక్ష ఉంటుందని వెల్లడించింది. కాలుష్యాన్ని నియంత్రించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. జీఆర్‌ఏపీ తొలి దశ అమలుతో కాలుష్య నియంత్రణకు సంబంధించిన ప్రస్తుత చర్యలను ముమ్మరం చేయడంపై అధికారులు దృష్టి సారించనున్నారు.

### గత పదేళ్లలో కాలుష్యం తీవ్ర సమస్య: మంత్రి

దిల్లీలో వాయు కాలుష్యంపై పర్యావరణ శాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి 12 ఏళ్ల కాలంలో రాజధానిలో గాలి నాణ్యత తీవ్రంగా దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాలు కాలుష్యానికి పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్ వంటి రాష్ట్రాలను బాధ్యులుగా చూపుతూ వచ్చాయని, అయితే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేకపోయాయని విమర్శించారు. అదే సమయంలో ప్రస్తుత ఏడాదిలో ఇప్పటివరకు 214 రోజులు 'గుడ్' లేదా 'మోడరేట్' కేటగిరీల్లో గాలి నాణ్యత నమోదైందని మంత్రి వెల్లడించారు. కొవిడ్ ప్రభావిత సంవత్సరాన్ని మినహాయించి చూస్తే, గత 12 ఏళ్లలో ఇదే అత్యధికమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలతో పాటు దిల్లీ ప్రజల సహకారం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు.

# ఆందోళనలు హింసకు దారితీస్తాయి

ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్‌ఈఎం) జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకా దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు కీలక సూచనలు చేసింది. స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాలని పేర్కొంది. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే అప్పీలేట్ కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ధర్మాసనం సూచించింది. అలాగే ఫ్రాన్స్‌లో విద్యార్థుల ఆందోళనలు అగ్నిప్రమాదాలు, దోపిడీలకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా ప్రస్తావించింది. దీంతో సీజేపీ నేతలు హైకోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.




సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోశ్ రాంకాలను అక్టోబర్ 13న పోలీసులు అరెస్టు చేశారు. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టే క్రమంలో వారు పోలీసుల బారికేడ్లను దాటి అక్కడికి ప్రవేశించినట్లు ఆరోపణలు ఉన్నాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేసినట్లు పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌ను నిరసన ప్రదేశంగా గుర్తించిన అనుమతులను రద్దు చేసిన తర్వాత అక్కడికి వెళ్లడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ న్యాయ కస్టడీని పొడిగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీజేపీ నేతలు దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. వారి కస్టడీ గడువు బుధవారంతో ముగియున్న నేపథ్యంలో పిటిషన్?ను అత్యవసరంగా విచారించేందుకు న్యాయస్థానం అంగీకరించింది. అయితే ప్రత్యామ్నాయ న్యాయ మార్గాలను అనుసరించకుండా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాసనం ప్రశ్నించింది. సంబంధిత ఎస్‌ఈఎం విచారణ కోసం వేచి చూడాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించింది. దీంతో పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

### బారికేడ్లు దాటడంపై కోర్టు అభ్యంతరం

జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం నిరసనల నిర్వహణలో పోలీసుల అనుమతి ప్రాధాన్యాన్ని వివరించింది. జంతర్‌మంతర్ నిరసన ప్రదేశంగా గుర్తింపు కోల్పోయిన తర్వాత కూడా అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించింది. బారికేడ్లను ఏర్పాటు చేయడం వెనుక నిర్దిష్టమైన ఉద్దేశం ఉంటుందని, వాటిని దాటడం వల్ల ఇతరులు కూడా ఆ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొంది. నిరసనకారుల నియంత్రణలో లేని వ్యక్తులు అక్కడికి చేరితే పరిస్థితులు సంక్లిష్టంగా మారవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. ఆందోళనకు సంబంధం లేని వారు ప్రవేశించి గందరగోళం సృష్టిస్తే, దాని ప్రభావం అసలు నిరసనకారులపైనా పడే ప్రమాదం ఉంటుందని సూచించింది. నిరసనలకు అనుమతి తీసుకోవడం అనేది ఆందోళనలను అడ్డుకోవడానికి మాత్రమే కాదని కోర్టు స్పష్టం చేసింది. ఇతరులు వచ్చి పరిస్థితులను చెడగొట్టకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడటం కూడా పోలీసుల అనుమతి విధానంలో కీలక ఉద్దేశమని వివరించింది.

### ఫ్రాన్స్ అల్లర్లతో పోలిక ఎందుకు?

విద్యార్థుల ఆందోళనలుగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మక ఘటనలకు దారితీసిన ఉదంతాలు దేశ సరిహద్దులకు పరిమితం కాలేదని హైకోర్టు పేర్కొంది. ఫ్రాన్స్‌లో విద్యార్థుల నేతృత్వంలో మొదలైన నిరసనలు చివరకు నిప్పంటించే ఘటనలు, దోపిడీలకు దారితీసిన పరిణామాలను ఉదాహరణగా ప్రస్తావించింది. నిరసన ప్రారంభమైనప్పుడు దాని ఉద్దేశం ఒకటిగా ఉన్నా, ఆ తర్వాత పరిస్థితులు మారే అవకాశం ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు నిరసన నిర్వాహకులు ఎవరు? వారి అనుబంధ సంస్థ ఏమిటి? ఆ సంఘం లక్ష్యాలేంటి? అనే అంశాలు ప్రాధాన్యం సంతరించుకుంటాయని పేర్కొంది. అయితే, నిషేధం లేదా అనుమతి రద్దు చేసిన ప్రదేశంలో నిరసన చేపట్టడం ఎంతవరకు తీవ్రమైన చర్యగా పరిగణించాలనే అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. బారికేడ్లు దాటి వెళ్లిన వ్యవహారంపై చట్టపరమైన అంశాలను ప్రత్యేకంగా పరిశీలిస్తామని తెలిపింది. నిరసన నిర్వహించిన తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ఆ చర్యల చట్టబద్ధతను పరిశీలించడం వేరే అంశమని ధర్మాసనం పేర్కొంది.

### 'మీరు జెన్-జెడ్ కాదు'

విచారణ సందర్భంగా సీజేపీ నేతల వయసును కూడా ధర్మాసనం అడిగి తెలుసుకుంది. సౌరవ్ దాస్ వయసు 26 ఏళ్లు కాగా, ఆశుతోశ్ రాంకా వయసు 31 ఏళ్లు. వారి వయసుల నేపథ్యంలో మీరు జెన్-జెడ్ తరానికి చెందినవారు కాదని వ్యాఖ్యానించిన న్యాయమూర్తి మిలీనియల్స్ ఏ వయో వర్గానికి చెందుతారని సరదాగా ప్రశ్నించారు. విద్యార్థుల ఉద్యమంగా మొదలైన నిరసన క్రమంగా వేరే స్వరూపం సంతరించుకుందనే విషయాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. నిరసనలో పాల్గొనే వ్యక్తులు మారకపోయినా, వారి ఆందోళనకు సంబంధించిన కారణాలు మారే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందనే అనుమానం ఏర్పడినప్పుడు నిర్వాహకుల నేపథ్యం, సంస్థ లక్ష్యాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది.

## అంగరంగా వైభవంగా 'జంబూ సవారీ'

## మైసూరులో ఘనంగా దసరా సంబరాలు

కర్ణాటకలోని మైసూరు నగరం విజయదశమి వేడుకలతో సందడిగా మారింది. 11 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన మైసూరు దసరా ఉత్సవాల ముగింపు ఘట్టంలో భాగంగా బుధవారం విజయదశమి ఊరేగింపు ప్రారంభమైంది. రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ ఉత్సవాలు కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, పూర్వపు రాజవైభవాన్ని ప్రతిబింబించాయి. సాయంత్రం జరిగే ప్రసిద్ధ 'జంబూ సవారీ'ని వీక్షించేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. 'ప్రశాంత' అనే ఏనుగు నేతృత్వంలో అలంకరించిన 12 ఏనుగులు ఈ ఊరేగింపులో పాల్గొననున్నాయి. 750 కిలోల బరువున్న బంగారు పూత పూసిన అంబారీలో చాముండేశ్వరి దేవి విగ్రహాన్ని ఉంచి ఊరేగించడం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మైసూరు దసరా వేడుకలను వీక్షించేందుకు వివిధ దేశాలకు చెందిన దౌత్యవేత్తలు, విదేశీ ప్రముఖులు హాజరయ్యారు. యూరోపియన్ యూనియన్ రాయబారి జీన్-ఎరిక్ పాక్వెట్, చైనా రాయబారి జు ఫీహాంగ్, భారతదేశంలో ఈక్వెడార్ రాయబారి ఫెర్నాండో బుచెలి, మొజాంబిక్ హైకమిషనర్ అర్మాండో పెడ్రో, బల్గేరియా రాయబారి నికోలే యాంకోవ్, బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ హర్‌బీర్ సంఘూ ఈ కార్యక్రమానికి వచ్చిన వారిలో ఉన్నారు. కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి బసవరాజ్ రాయరెడ్డి వారికి స్వాగతం పలికారు. డానిష్ కాన్సుల్ జనరల్ పీటర్ వింతర్, ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్ ఓర్లీ వీట్జ్‌మాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్, అర్మేనియా రాయబార కార్యాలయ కౌన్సిలర్ మారత్ మెలికియన్ కూడా వేడుకల్లో పాల్గొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ఆహ్వానం మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, కేరళకు చెందిన ప్రముఖ నాయకుడు వి.డి. సతీశన్ కూడా ఈ ఏడాది వేడుకలకు హాజరవుతున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశ, విదేశాల ప్రముఖుల రాకతో మైసూరు దసరా ఉత్సవాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

### రాజవంశ సంప్రదాయాలకు ప్రత్యేక పూజలు

మైసూరు రాజప్రాసాదంలో విజయదశమి సందర్భంగా సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వపు మైసూరు రాజవంశ వారసుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ అంబ విలాస్ ప్యాలెస్ నుంచి అదే ప్రాంగణంలోని భువనేశ్వరి దేవి ఆలయం వరకు 'విజయ యాత్ర' చేపట్టారు. అక్కడ శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.56 గంటల మధ్య శుభప్రదమైన మకర లగ్నంలో ప్రధాన ఊరేగింపు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంబ విలాస్ ప్యాలెస్‌లోని బలరామ ద్వారం వద్ద డి.కె. శివకుమార్, ఇతర మంత్రులు, ప్రముఖులు 'నంది ధ్వజం'కు పూజలు చేశారు. అనంతరం విజయదశమి ఊరేగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఊరేగింపు ప్రారంభానికి కొన్ని గంటల ముందే ప్రజలు మార్గమధ్యంలో పెద్ద సంఖ్యలో వేచి ఉన్నారు.

## డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది."

### డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

### నక్సలిజం నిర్మూలనలో పోలీసుల పాత్ర కీలకం

అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

### అమర పోలీసులకు ప్రధాని మోదీ నివాళులు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## జాతీయ భద్రతను పరిరక్షించడంలో కేంద్రం విఫలం

### మణిపుర్ హింసాకాండపై కాంగ్రెస్

మణిపుర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్

మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ అసమర్థత వల్లే రాష్ట్రం మళ్లీ రక్తసిక్తమవుతోందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మే 2023లో లోయ ప్రాంతానికి చెందిన మైతీ వర్గానికి, కొండ ప్రాంతానికి చెందిన కుకీ వర్గానికి మధ్య ప్రారంభమైన జాతి ఘర్షణలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 306 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 49 మంది ఆచూకీ తెలియకుండా పోయిందని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ ఘర్షణల ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయని ఖర్గే అన్నారు. వేలాది మంది తమ ఇళ్లకు దూరంగా సహాయక శిబిరాల్లో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడం, బాధితులకు భద్రత కల్పించడం, నిర్వాసితులను తిరిగి వారి నివాసాలకు చేర్చడం వంటి అంశాల్లో కేంద్రం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

### మోదీ, అమిత్ షాకు మూడు ప్రశ్నలు

మణిపుర్ పరిస్థితులపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మూడు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. జూన్ 2023లో అమిత్ షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి, పౌరులను రక్షించడానికి, భద్రతాపరమైన సవాళ్లను పరిష్కరించడానికి ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటని నిలదీశారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. సహాయక శిబిరాల్లో 31 అసహజ మరణాలు సంభవించినట్లు సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ, వేలాది మంది ఇంకా ఎందుకు నిరాశ్రయులుగా ఉన్నారని ఖర్గే ప్రశ్నించారు. మహిళలు, పిల్లలు, నిర్వాసిత కుటుంబాల భద్రత, గౌరవం, పునరావాసం కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు పైగా కాలం గడిచినా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంత్రిని మార్చడం, తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా శాంతి నెలకొనలేదని ఖర్గే అన్నారు. హింస ప్రారంభమైన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపుర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతటి పాలనా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అమాయకుల ప్రాణాలు మరెన్ని కోల్పోతే కేంద్రం స్పందిస్తుందని నిలదీశారు. మణిపుర్‌కు న్యాయం, గౌరవం, రాజ్యాంగ హక్కులు, శాశ్వత శాంతి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర భద్రత, స్థిరత్వాన్ని బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టకూడదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఖర్గే ఆరోపించారు.

# రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

-మొదటిపేజీ తరువాయి

చేయాలన్న చంద్రబాబు, రెబల్స్‌గా నిలిచిన వాళ్లపై సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలతో దశల వారీగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జనసేన, బీజేపీ నేతలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలని, మిత్రపక్షాల అధికారిక అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కూడా రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం లోపించకుండా ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

నామినేటెడ్ పదవుల్లో అవకాశం: టికెట్లు ఆశించి దక్కించుకోలేకపోయిన వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా రెబల్స్‌గా నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోకుంటే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. 'చెప్పాం.. చేస్తున్నాం ' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంతో పాటు వైఎస్సార్సీపీ అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని అన్నారు.

కోర్టు తీర్పులను సైతం వక్రీకరిస్తూ: రాజకీయాల్లో జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్లు ఉంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడతాయని చంద్రబాబు విమర్శించారు. తానే విధ్వంసానికి దిగుతూ, తిరిగి కోర్టులను ఆశ్రయించడం జగన్ లాంటి వారికే చెల్లుతుందని వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పులను సైతం వైఎస్సార్సీపీ వక్రీకరిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని, వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తులతో రాజకీయం చేయాల్సి వస్తోందని విమర్శించారు. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే వైఎస్సార్సీపీ అధినేత బెంగళూరులో కూర్చొని విధ్వంసాలకు కుట్రలు చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఏ మున్సిపాలిటీలో ఎవరిని బరిలోకి దించాలనే దానిపై కూటమి నేతలు చర్చిస్తుంటే, ఏ ప్రాంతానికి, ఏ రాష్ట్రం నుంచి గుండాలను తీసుకురావాలనే ఆలోచనలో జగన్ ఉన్నారని విమర్శించారు. విధ్వంసాలకు పాల్పడి, వాటిని అడ్డుకునే ప్రయత్నం జరిగితే కోర్టులను ఆశ్రయించి ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వారం రోజులే గడువు ఉండటంతో మిగిలిన సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చంద్రబాబు నేతలకు సూచించారు. అన్ని మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని అన్నారు.

# జగన్ వేసిన ట్రాప్‌లో చంద్రబాబు చిక్కుకున్నారా




**పులివెందుల :** స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే టీడీపీ, వైసీపీలు రెండూ ఒకే బాట పయనిస్తున్నాయి. అరాచకాలలో ఒకరిని మించి మరొకరు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో వైఎస్ జగన్ పాలనపై విమర్శలు చేసే చంద్రబాబు నేడు జరుగుతున్న పరిస్థితులను అవతలి వారిపైకి నెట్టడం సమర్థనీయం కాదు. ఎన్నికలంటే శాంతిభద్రతల సమస్య తలెత్తకూడదు. ఇప్పుడు జరుగుతున్న, జరిగిన పరిణామాలకు కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా చేష్టలుడిగి చూస్తున్నట్లు కనిపిస్తుంది. ఇంత ఉదాసీన వైఖరి కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇక ఏ ప్రభుత్వం వచ్చినా ఇవే పరిస్థితులు తలెత్తక మానవన్న కామెంట్స్ రాజకీయ విశ్లేషకులు కూడా చేస్తున్నారు.రాజకీయాలు చూడండి. అయితే ఇప్పుడు ఏపీలో మాత్రం అధికార పార్టీది, విపక్ష పార్టీది ఒకే దారి అన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు వైసీపీ బాధిత పార్టీగా కనిపించవచ్చు. కానీ అదే తమ పాలనలో జగన్ ప్రభుత్వం అవలంబించిన చర్యలేవిటి? అని చంద్రబాబు ప్రశ్న కూడా అందరూ ఆలోచించాల్సిన విషయమే. అలాగే ఇదే విమర్శ రేపు చంద్రబాబు కూడా ఎదుర్కొనే పరిస్థితులు రావచ్చు. నాడు కుప్పం నియోజకవర్గంలో జగన్ చేసిన పని, నేడు పులివెందులలో టీడీపీ చేసింది. ఇందులో తప్పు వెతుక్కోవడానికి ఇద్దరిలోనూ వెతికినా కనిపించవు. కానీ జనం మాత్రం వీటిని గమనిస్తూనే ఉంటారన్న విషయాన్ని మాత్రం వైసీపీ, టీడీపీలు మర్చి పోకూడదు. ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించాలంటే రెండు పార్టీల అధినేతలు ఎవరికి వారే ఆత్మవిమర్శలు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. స్థానిక సంస్థల ఎన్నికలను టీడీపీ, వైసీపీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అధికారంలో ఉన్న కూటమి పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలుపు సాధించుకోవాలని సహజంగానే భావిస్తుంది. అదే సమయంలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత బలోపేతం అయితే రానున్న సాధారణ ఎన్నికలకు పుంజుకుంటామని భావన కారణంగానే ఈ రకమైన పరిస్థితులు ఏర్పడ్డాయన్నది కాదనలేని వాస్తవం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అందులో తప్పులేదు. కానీ హింసా రాజకీయాలకు స్వస్తి పలకాలి. అనుభవమున్నచంద్రబాబు కు ఇది ఎంత మాత్రం అభిలషణీయం కాదు. ఒకరకంగా జగన్ వేసిన ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారా? అన్న అనుమానం కూడా చాలా మంది సీనియర్ నేతల్లో వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్సిపల్ నామినేషన్ల సందర్భంగానే చూశాం. ఇక జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో ఇంకెంత రగడ చూడాలో.. .దేవుడా ఏపీకి నీవే దిక్కు. అని అనుకోవడం తప్ప చేసేదేమీ లేదు

వ్యూహాలు ప్రతివ్యూహాలతో

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పాచికలు పారినట్లు కనపడుతుందివైఎస్ మోహన్ రెడ్డి వ్యూహాలు ప్రతివ్యూహాలతో సర్వసన్నద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేందుకు ఆయన వేస్తున్న అడుగులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉంది. దీంతో తాడిపత్రి మున్సిపాలిటీ తప్పించి అన్నింటా వైసీపీ విజయం సాధించింది. అయితే ఇప్పుడు టీడీపీ పాలనపై వ్యతిరేకత తెచ్చేందుకు, తమ పార్టీపై సానుభూతి కురిసేందుకు జగన్ వేసిన వ్యూహం సక్సెస్ అయినట్లే కనపడుతుంది. ప్రతి చోట ఖచ్చితంగా నామినేషన్లు వేయాలని, ఏకగ్రీవం జరిగితే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కూడా ఇవ్వనని జగన్ నాడు చేసిన హెచ్చరికలను వేరే విధంగా చూసిన వారికి ఇప్పుడు అసలు విషయం అర్థమవుతుంది. జగన్ తన ఎత్తుగడలో భాగంగనే నామినేషన్లు వేయించి అభ్యర్థులను బరిలోకి దిగితే శాంతిభద్రతలు అదుపు తప్పి టీడీపీ పాలనపై వ్యతిరేకత ఏర్పడుతుందని అంచనా నిజమవుతుంది. గత రెండు రోజులుగా జరుగుతున్న నామినేషన్ల పర్వం చూస్తేనే ఇది ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది.మ్యాప్‌లు చూడండి ప్రతి సీటులోనూ పోటీకి... గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను పునరావృతం కానివ్వకుండా, ఈసారి ప్రతి స్థానంలోనూ వైసీపీ అభ్యర్థిని పోటీకి నిలపాలని జగన్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా అధికార కూటమికి ఏకగ్రీవాలు చేసుకునే అవకాశం ఇవ్వకూడదని, ఒకవేళ ఏదైనా నియోజకవర్గంలో ఏకగ్రీవమైతే దానికి స్థానిక నాయకత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు పూర్తయి ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో అధికారికంగా ప్రకటించినప్పటికీ... వైఎస్ జగన్ మాత్రం ఒక అడుగు ముందే వేసి మొదటి విడతగా 27 మంది అభ్యర్థులతో కూడిన జాబితాను కూడా విడుదల చేశారు. గ్రౌండ్ రిపోర్టుల ఆధారంగా ప్రజాదరణ కలిగిన బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తూ కొత్త ఎత్తుగడలతో ముందుకు వెళ్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండి.. ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం లేదా పోలీస్ వ్యవస్థల నుంచి ఎదురయ్యే ఒత్తిళ్లను, అక్రమాలను తట్టుకునేందుకు వీలుగా నియోజకవర్గాల వారీగా ప్రత్యేక లీగల్ సెల్స్, మీడియా సెల్స్‌ను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా అధికార దుర్వినియోగ ఘటనలు జరిగితే వాటిని రికార్డ్ చేయడానికి 'డిజిటల్ డైరీ' విధానాన్ని తీసుకువచ్చారు. ఈ స్థానిక ఎన్నికలను కేవలం ఒక పోటీలా కాకుండా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత పార్టీని గ్రామ స్థాయి నుండి తిరిగి బలోపేతం చేసుకునే ఒక ప్రక్రియగా జగన్ భావిస్తున్నారు. అందుకోసం రీజనల్ కో-ఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఆగడాలు చూసి క్యాడర్ లోనూ కసి పెరుగుతుందని, అది తమకు వచ్చే సాధారణ ఎన్నికల్లో అనుకూలంగా మారుతుందని జగన్ అంచనా వేశారు. అనుకున్నట్లుగానే క్యాడర్ ఏకతాటిపైకి రావడంతో జగన్ పాచిక పారినట్లయింది. అధికార కూటమి సీట్ల సర్దుబాటు పూర్తి చేసుకుని పటిష్టంగా ఉన్న నేపథ్యంలో, జగన్ ముందస్తు వ్యూహాలు మరియు ఒంటరి పోరాటం క్షేత్రస్థాయిలో ఎంతవరకు ఓటర్లను ఆకర్షిస్తాయనే దానిపైనే ఆయన "పాచిక" సక్సెస్ ఆధారపడి ఉంటుంది. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటే అది తమకు కలసి వస్తుందని అంచనా వేస్తున్నారు జగన్.

## ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్



-మొదటిపేజీ తరువాయి

దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

# జగన్‌ను ర్యాగింగ్ చేసిన విజయసాయి!

**విజయవాడ :** మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి దసరా పండుగ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి సంబంధించిన ముహూర్తాన్ని, ఆశయాలను వెల్లడిస్తూ కీలక ప్రకటన చేశారు. ఈ క్రమంలో ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా కొత్త పార్టీ ఆవిర్భవించబో తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2 పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలకడం, కులపిచ్చి, మతపిచ్చి రాజకీయాలను రూపుమాపడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. అలాగే రెడ్ బుక్ రాజ్యాంగం, రప్పారప్పా ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించి, కరువు కాటకాలు, కరెంటు కోతలు లేని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తామని దసరా పండుగరోజు మాజీ ఎంపీ ప్రకటించారు.విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీ ప్రకటన తేదీని, ముహూర్తాన్ని ప్రకటించారు. అన్నీ పదకొండులు వచ్చేలా చూసుకున్నారు. గతంలో దసరాకే పార్టీ పెడతానని చెప్పిన ఆయన .. పార్టీ పెట్టే రోజును దసరా రోజునుప్రకటించారు. ఆ రోజును, ముహూర్తాన్ని చూస్తే ఆయన జగన్ రెడ్డిని ర్యాగింగ్ చేశారని సులువుగా అర్థమైపోతుంది. 11వ నెల 11వ తేదీన సరిగ్గా ఉదయం 11 గంటల 11 నిమిషాలకు విజయవాడలోని ఏ-కన్వెన్షన్‌లో నూతన పార్టీని ఘనంగా ఆవిష్కరించనున్నట్లు ప్రకటించారు.గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర పరాజయం పాలై కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అప్పట్నుంచి 11 అంటే వైసీపీ నేతలు ఉలిక్కి పడుతున్నారు. విపక్ష హోదా కూడా దక్కకుండా చేసిన ఆ 11 సంఖ్య జగన్‌కు, వైఎస్సార్సీపీ శ్రేణులకు రాజకీయంగా ఒక పెద్ద పీడకలగా మారింది. అలాంటి పచ్చి పుండుపై కారం చల్లేలా.. విజయసాయిరెడ్డి తన పార్టీ ప్రకటన ముహూర్తంలో నెల, తేదీ, గంటలు, నిమిషాలు అన్నీ కలిపి వరుసగా 11:11:11:11 వచ్చేలా పక్కాగా సెట్ చేశారు. గతంలో జగన్‌కు ఆర్థిక, రాజకీయ సలహాదారుగా నిలిచి లెక్కల మాస్టారు గా పేరుగాంచిన సాయిరెడ్డి.. ఇప్పుడు అదే లెక్కలతో జగన్ ఓటమి సంఖ్యను గుర్తుచేస్తూ పబ్లిక్‌గా ట్రోల్ చేశారుకేవలం ముహూర్తంతోనే ఆగకుండా పార్టీ ఎజెండా ద్వారా కూడా జగన్ పాలనను, వైఎస్సార్సీపీ మూలాలను విజయసాయిరెడ్డి తీవ్రంగా ఎద్దేవా చేశారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల దోపిడీకి ముగింపు పలికేలా.. రప్పరప్ప ఫ్యాక్షన్ల నుంచి విముక్తి కల్పించేలా.. జెన్-జీ నాయకుల తయారీ ఫ్యాక్టరీగా తమ పార్టీ వస్తోందని పోస్టర్‌లో పేర్కొనడం జగన్‌ను నేరుగా టార్గెట్ చేయడమే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సొంత ప్రయోజనాలు చూసుకున్నారని, యువతను కేవలం జేజేలు కొట్టే గుంపులుగా మార్చారని దశకంఠుడి అవలక్షణాలంటూ 10 పాయింట్లతో జగన్ రాజకీయ తీరును ఉతికి ఆరేశారు. నిన్నటిదాకా తమతో ఉన్న ముఖ్య నేతే ఇలా 11 నంబర్‌తో వ్యంగ్యాస్త్రాలు సంధించడం తాడేపల్లి ప్యాలెస్‌కు మింగుడుపడటం లేదుకొన్ని రోజుల కిందట విజయసాయిరెడ్డి పార్టీ ఆవిర్భావం ప్రకటన చేయాల్సి ఉండగా.. అనారోగ్యం కారణంగా వాయిదా వేసుకున్నట్లు ప్రకటించారు. ఆయుర్వేద చికిత్స తీసుకుంటున్నానని, త్వరలోనే పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేస్తానన్నారు. అయితే వైసీపీ నుంచి బెదిరింపులకు పాల్పడటంతో ఆయన వెనక్కి తగ్గారని, మరికొన్ని వర్గాల వారు విజయసాయిరెడ్డిని భయపెట్టడంతో మాజీ ఎంపీ వెనక్కి తగ్గారని ప్రచారం జరిగింది. అయితే తాను పార్టీ పెట్టడంలో వెనక్కి తగ్గేదిలేదని, తనను ఎవరూ బెదిరించలేదన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోసం కచ్చితంగా తన పోరాటం కొనసాగుతుందన్నారు.

# వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం

-మొదటిపేజీ తరువాయి

బోర్డు సమావేశాల్లో ప్రస్తావనకు రానున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది.

**ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశం**

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి.

**టెలిమెట్రీల ఏర్పాటుపై**

గతంలో కృష్ణా బోర్డుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దాంతో ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం, ఇతర అభ్యంతరాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన, నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రెండు రాష్ట్రాలు ఇప్పటికే బోర్డులకు ఫిర్యాదులు చేశాయి. ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం, నిబంధనల అమలు వంటి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బోర్డు సమావేశాల్లో ఆయా ఫిర్యాదులను ప్రస్తావించి, సంబంధిత అంశాలపై స్పష్టత కోరే అవకాశం ఉంది. ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల స్థితి, బోర్డుల పరిధి, రాష్ట్రాలు పాటించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై కూడా సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నదీ జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశం కూడా సమావేశాల్లో ప్రస్తావనకు రానుంది. గతంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ అందులో కొన్ని సరిగ్గా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్తగా ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మరికొన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. దీంతో నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరగనుంది.

**నిధుల అంశంపై చర్చ జరిగే అవకాశం**

కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు రానున్నాయి. బోర్డులకు రెండు రాష్ట్రాల నుంచి రావాల్సిన నిధుల అంశంపై చర్చ జరగనుంది. ఈనెల 30న జరిగే గోదావరి బోర్డు సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్ అంశం కూడా ప్రస్తావకు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎగువ ప్రాంతాల్లో నీటి మట్టాలు, ముంపు ప్రభావం, సంబంధిత ప్రాంతాలపై పడే పరిణామాలపై గతంలోనే తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అథారిటీ గతంలో తెలిపింది. జీఆర్ఎంబీ సమావేశంలో ఆ అంశంపై మరోమారు చర్చ జరిగే అవకాశం ఉంది. వీటితోపాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇతర అంశాలు కూడా.. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో చర్చకు రానున్నాయి.

## 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం



-మొదటిపేజీ తరువాయి

సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్**

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం**

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# అమలాపురం చారిత్రక వీర విద్యా వైభవం

**అబ్బిరెడ్డి రామదాసు 171వ చెడీ--తాలింఖానా దసరా మహోత్సవాలకు ఘన ఆహ్వానం:గంగుమళ్ళ**



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 21** అంబేద్కర్ కోనసీమ సాంస్కృతిక చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన అబ్బిరెడ్డి రామదాసు చెడీ--తాలింఖానా 171వ వార్షికోత్సవ దసరా మహోత్సవాలు అక్టోబర్ 21వ తేదీ బుధవారం అమలాపురంలోని మహిపాల వీధిలో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ప్రముఖులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు.ఈ క్రమంలో అయినవిల్లి మండలం,కె.జగన్నాధపురం గ్రామంలోని సామాజిక స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక మండల జడ్పిటిసి మాజీ సభ్యురాలు గంగుమళ్ళ శ్రీనివాస్ శ్రీమతి కాశీ అన్నపూర్ణ దంపతుల స్వగృహానికి చెడీ--తాలింఖానా నాలుగో తరం వారసులు అబ్బిరెడ్డి మల్లేష్,అబ్బిరెడ్డి నరేష్,అబ్బిరెడ్డి సురేష్‌లతో పాటు గురువులు నరసింహారావు (దొరబాబు),రమేష్,అబ్బిరెడ్డి కుటుంబీకులు మూర్తి,చిన్న ఆకుల ఈశ్వరరావు తదితరులు విచ్చేశారు.ఈ సందర్భంగా దుస్సాలువ తో సత్కరించి మెమెంటోతో పాటు ఆహ్వాన పత్రికను అందజేసి దసరా మహోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గంగుమళ్ళ శ్రీనివాస్ దంపతులు మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తమ పూర్వీకుల నుంచి నాలుగు తరాలుగా వారసత్వంగా అందుతున్న సంప్రదాయ వీర విద్యను కాపాడుతూ,భావితరాలకు అందించాలనే సంకల్పంతో అబ్బిరెడ్డి మల్లేష్,అబ్బిరెడ్డి నరేష్,అబ్బిరెడ్డి సురేష్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం.ముఖ్యంగా అబ్బిరెడ్డి మల్లేష్,అబ్బిరెడ్డి సురేష్ అమెరికాలో నివసిస్తున్నప్పటికీ, ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల సందర్భంగా స్వదేశానికి విచ్చేసి సంప్రదాయ వీర విద్యా ప్రదర్శనల్లో పాల్గొనడం విశేషం.ఉత్సవాల కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చిస్తూ,వ్యయప్రయాసలను భరిస్తూ కుటుంబ వారసత్వాన్ని కొనసాగించడం వారి కళాభిమానానికి, సంప్రదాయ పరిరక్షణ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.ఇటువంటి వారసత్వ కళలు కనుమరుగుకాకుండా వాటిని కాపాడుతూ,భావితరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత.ఈ సంప్రదాయ వీర విద్యను కొనసాగిస్తున్న గురువులు కుటుంబ సభ్యులు నిర్వాహకులందరికీ నా ప్రత్యేక అభినందనలు అని పేర్కొన్నారు.అక్టోబర్ 21న రాత్రి 7 గంటలకు అమలాపురంలోని మహిపాల వీధిలో భేతాళ పూజ(ఆయుధ పూజ)నిర్వహించిన అనంతరం బ్యాండు మేళాల నడుమ సంప్రదాయ చెడీ--తాలింఖానా వీర విద్యా ప్రదర్శనతో పాటు శ్రీ రాజహంస ఊరేగింపు వైభవంగా జరగనుంది.ఈ కార్యక్రమాలు అమలాపురం చారిత్రక,సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించనున్నాయి.అబ్బిరెడ్డి రామదాసు 171వ చెడీ--తాలింఖానా దసరా మహోత్సవాలు ఘనంగా,విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ అన్నపూర్ణ శ్రీనివాస్ లు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# లక్ష్మీపురం పల్లెపాలెంలో రుద్రార్చన -- సింధూరార్చన





**విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా అధ్వర్యంలో**

**కృతివెన్ను, అక్టోబర్ 20:(మీ వార్త ప్రతినిధి)** 69 మంది మహిళల భాగస్వామ్యం -- ధార్మిక చైతన్యం, సామాజిక సమరసతకు ప్రాధాన్యం విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "గ్రామగ్రామాన రుద్రార్చన -- సింధూరార్చన" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం కృతివెన్ను మండలం లక్ష్మీపురం పల్లెపాలెంలోని అమ్మవారి పందిరిలో రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 69 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, మహిళలకు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విస్తృత భాగస్వామ్యం కల్పించడం, హిందూ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు సామాజిక సమరసతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రీ బసవాని నీలజలం కీలకంగా కృషి చేశారు. ఆయన కృషితో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పీవీఎస్ నాయుడు సందేశమిస్తూ, గ్రామగ్రామాన ఇటువంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం, పరస్పర గౌరవం, సామాజిక ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యంతో సంప్రదాయాలను కొనసాగిస్తూ, దేవభక్తి -- దేశభక్తి భావనలను ప్రజల్లో విస్తరించడం, సామాజిక సమరసతను ఆచరణలో బలోపేతం చేయడం తమ సంకల్పమని తెలిపారు.దుర్గావాహిని కృష్ణా జిల్లా ప్రముఖ్ శ్రీమతి జాన్యవుల ఝాన్సీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ధార్మిక సంప్రదాయాల పరిరక్షణకు, మహిళల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడానికి ప్రోత్సాహకరమని పేర్కొన్నారు.కార్యక్రమ విజయానికి కృషి చేసిన శ్రీ బసవాని నీలజలంతో పాటు పాల్గొన్న మహిళలకు, సహకరించిన స్థానిక నిర్వాహకులకు డా. బూరగడ్డ శ్రీనాథ్, శ్రీ పీవీఎస్ నాయుడు అభినందనలు తెలియజేశారు.గ్రామగ్రామాన ధార్మిక చైతన్యం -- మహిళా భాగస్వామ్యం -- సామాజిక సమరసత,వందేమాతరం!శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం జిల్లా కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# గ్రామగ్రామాన రుద్రార్చన -- సింధూరార్చన

**విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా**



**కృతి వెన్ను అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** ధార్మిక చైతన్యం ౹ మహిళా భాగస్వామ్యం ౹ సామాజిక సమరసత ౹ వందేమాతరం,చౌరంపూడిలో వీర్ల అంకమ్మ వారి ఆలయం వద్ద రుద్రార్చన -- సింధూరార్చన108 మంది మహిళల భాగస్వామ్యంతో ఘనంగా ధార్మిక కార్యక్రమం,చౌరంపూడి, అక్టోబర్ 20: విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో చేపట్టిన "గ్రామగ్రామాన రుద్రార్చన -- సింధూరార్చన" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బంటుమిల్లి మండలం చౌరంపూడి గ్రామంలోని వీర్ల అంకమ్మ వారి ఆలయం వద్ద రుద్రార్చన, సింధూరార్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 మంది మహిళలు పాల్గొని భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామగ్రామాన ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడం, మహిళలను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం, హిందూ సంప్రదాయాలను పరిరక్షించడం, సమాజంలో ఐక్యతతో పాటు సామాజిక సమరసతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యాలని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వందేమాతరం నినాదంతో దేవభక్తి -- దేశభక్తి భావనలను ప్రజల్లో పెంపొందిస్తూ, మాతృభూమి పట్ల గౌరవం, సమాజం పట్ల సేవాభావం ప్రతి ఒక్కరిలో అలవడాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలను కేంద్రంగా చేసుకొని మహిళల భాగస్వామ్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ధార్మిక చైతన్యంతో పాటు ప్రజల మధ్య సత్సంబంధాలు, పరస్పర గౌరవం, సామాజిక సమరసత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా సహ కార్యదర్శి శ్రీ పుప్పాల నరసింహరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీ ఇల్లూరి నాగబాబు, శ్రీ మోరల వెంకటేశ్వరరావు, శ్రీ దాసరి జ్యోతిబాబు, శ్రీ వల్లభ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పీవీఎస్ నాయుడు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, సహకరించిన ఆలయ నిర్వాహకులకు, స్థానిక ప్రముఖులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. గ్రామగ్రామాన ఇటువంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, హిందూ సమాజ ఐక్యతను బలోపేతం చేయడం, సామాజిక సమరసతను ఆచరణలో చూపించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామగ్రామాన ధార్మిక చైతన్యం -- ప్రతి గ్రామంలో మహిళా భాగస్వామ్యం -- సమాజంలో సామాజిక సమరసత -- ప్రతి హృదయంలో దేశభక్తి.వందేమాతరం!శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం జిల్లా కార్యాలయ ప్రముఖ్
విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

# తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టితో మంత్రి గొట్టిపాటి సమావేశం

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం విద్యుత్ శాఖ మంత్రి మరియు పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి, గొట్టిపాటి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అభ్యర్థుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని పరిష్కరించుకుని, కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే బొలిశెట్టి కి సూచించారు. అనంతరం ఎమ్మెల్యేతో మంత్రి ఏకాంతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, కూటమి నాయకులు పాలూరు వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, బేతిన గిరిధర్, సిద్ధా వీర్రాజు, కేశవట్ల విజయ్, బండారు బెనర్జీ బాబు, అత్తిలి బాబి, మద్దిపాటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నడూ లేనంత ప్రశాంతంగా పోలీసుల పర్యవేక్షణలో మొదటి రోజు నామినేషన్లు .



**రౌతులపూడి అక్టోబర్ 21:( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** రౌతులపూడి పోలీసు అధికారి జి వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో మండలంలో ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు గతంలో మరి ఎప్పుడు లేనంత ప్రశాంత వాతావరణం లో నిర్వహించబడ్డాయి. ఆయన నామినేషన్లు జరిగే మండల పరిషత్తు కార్యాలయం వద్ద అవసరమైన చర్యలు చేపట్టారు. అభ్యర్థితోపాటు ఒకరి లేదా ఇద్దరినీ మాత్రమే అనుమతిస్తూ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నామినేషన్లు జరగడానికి తగు చర్యలను చేపట్టారు. దీనితో మండలంలో నామినేషన్లు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఆయనతోపాటు ఏ ఎస్ ఐ వెంకట అప్పారావు సిబ్బంది ఉన్నారు.

# గూడూరు ముక్కొల్లు సెగ్మెంట్ నుంచి ఎంపీటీసీ వైస్సార్సీపీ అభ్యర్థి గా

**సమ్మెట సీతమహాలక్ష్మి**



**గూడూరు అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** గూడూరు మండలం ముక్కొల్లు సెగ్మెంట్ నుంచి ఎంపీటీసీ అభ్యర్థి గా వైస్సార్సీపీ తరుపున గూడూరు మండలం లో మొదటి నామినేషన్ వేసిన శ్రీ మతి సమ్మెట సీతమహాలక్ష్మి ఈ కార్యక్రమం లో గూడూరు మండలం గూడూరు మండలం ఎంపీపీ అభ్యర్థి శ్రీ వేముల సురేష్ (రంగబాబు ), గూడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సమ్మెట జయవర్ధన్, వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ సంఘ మధుసూదన్ రావు, గూడూరు మండలం వైస్ ఉపాధ్యక్షులు శ్రీ రాయన శ్రీహరి, జిల్లా సెక్రెటరీ పిండి వెంకన్నబాబు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం విజయ్ కుమార్, ముక్కొల్లు మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీ యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, మండల రైతు విభాగం ఉపాధ్యక్షులు సమ్మెట రాంబాబు, శ్రీ మతి పెన్నేరు శివ పార్వతి, సమ్మెట రాజేశ్వరావు, సమ్మెట రామచంద్ర రావు, గుడివాడ నాగ సంపత్, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# టీడీపీ రెబల్ అభ్యర్థిగా కిడారి రమేష్ బాబు



**జి మాడుగుల(మీ వార్త ప్రతినిధి):** జిమాడుగుల మండలం .వంతల, పెదలోచలి పంచాయతీకి ఇండిపెండెంట్ ఎంపీటీసీ అభ్యర్థిగా కిడారీ రమేష్ బాబు నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, వంతల పెదలోచలీ పంచాయతీలో టిడిపి పార్టీకి ఎన్నో ఏళ్లగా సేవ చేస్తూ, టిడిపి పార్టీలో మంచి గుర్తింపు, ప్రజాబలం గల కిడారి రమేష్ బాబుకు, ఎంపీటీసీ అభ్యర్థిగా బీఫామ్ కావాలని వేడుకున్న ,పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, ఎన్నో ఏళ్లగా పార్టీకి సేవలు అందిస్తున్న పార్టీ అధిష్టానం తనను గుర్తించకపోవడంతో పార్టీపై విసుకు చెంది, ఎంపీటీసీ అభ్యర్థిగా సీట్ ఖరారు చేయకపోవడంతో , పార్టీ నుంచి సానుకూలమైన వాతావరణం రాకపోవడంతో, నేడు టిడిపి రెబల్ అభ్యర్థిగా సుమారు 200 మంది పార్టీ మద్దతుదారులతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ సందర్భంగా పేదలోచలి, వంతల పంచాయతీ ప్రజలు తనకు మద్దతుగా నిలిచి అత్యధిక మెజారిటీతో ఎంపీటీసీ అభ్యర్థిగా గెలిపిస్తారని కోరి ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

# నేడు బంటుమిల్లి జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా బొర్రా రమేష్ నామినేషన్......



**మచిలీపట్నం అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** బంటుమిల్లి మండల జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా అర్తమూరు గ్రామ మాజీ సర్పంచ్ బొర్రా రమేష్ తన నామినేషన్ సెట్ ను బుధవారం మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించనున్నారు. అర్తమూరు గ్రామ మాజీ సర్పంచ్ గా, మాజీ ఎంపీటీసీ గా బలమైన సామాజిక వర్గం నాయకుడిగా, అపార రాజకీయ అనుభవం వున్నా నాయకుడిగా మంచి పేరు ప్రఖ్యతలు కలిగిన బొర్రా రమేష్ ను బంటుమిల్లి జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా ఉప్పాల రాము ఖరారు చెయ్యడం, మండల వైసీపీలో ఫుల్ జోష్ రావడానికి కారణం అయ్యింది. ఈ సందర్భంగా బొర్రా రమేష్ తొలి ఉదయం ప్రతినిధితో మాట్లాడుతూ తనకు అవకాశం యిచ్చి జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో దింపుతున్నా పెడన వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము కూ కృతజ్ఞతలు అని, బుధవారం ఉదయం అర్తమూరు గ్రామం నుంచి ప్రారంభం అయ్యే తన నామినేషన్ ర్యాలీలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఉప్పాల రాము ఫాలోవర్స్ అందరు భారీ స్థాయిలో పాల్గొని నామినేషన్ కార్యక్రమం విజయవంతం చెయ్యాలి అని, ఎన్నికల ప్రచారంలో సైతం అందరు తనకు వెన్నుదన్నుగా ఉండి ప్రతి గ్రామంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అందించిన నవరత్నాలు పథకాల గురించి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై అందరు ఓటేసి వైసీపీ తరపున నిలబెట్టిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ మునిసిపల్ అభ్యర్థులను, వైసీపీ మద్దతుతో బరిలో నిలిచే పంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబెర్ లా భారీ విజయానికి కృషి చేద్దామని అన్నారు.

# పెంటపాడు మండల పరిషత్ అధ్యక్ష అభ్యర్థిగా పుల్లా వెంకట రామలక్ష్మి (బాబీ) నామినేషన్ దాఖలు

## అల్లంపురం గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి తీరుతా

**పెంటపాడు అక్టోబర్ 21 (మీ వార్తా ప్రతినిధి)** పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం కూటమి తరపున మండల పరిషత్ అధ్యక్ష అభ్యర్థిగా జనసేన పార్టీ పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి సతీమణి పుల్లా వెంకట రామలక్ష్మి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అలంపురం ఎంపీటీసీ-2 స్థానం నుండి ఆమె పోటీ చేయనున్నారు. కూటమి నాయకుల సమక్షంలో కోలాహలంగా నామినేషన్ కార్యక్రమం జరిగింది. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లా బాబి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు ఎంపీపీగా అవకాశం కల్పించినప్పటికీ, తన స్వగ్రామంలో అవకాశం లేకపోవడంతో అలంపురం గ్రామ ప్రజలు ఇచ్చిన హామీతో అలంపురం నుండి ఎంపీటీసీగా పోటీ చేస్తున్నామన్నారు. తమకు అవకాశం



ఇస్తే నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ జరగనంత అభివృద్ధి అలంపురం గ్రామంలో చేసి చూపిస్తామని చెప్పారు. అనుక్షణం అభివృద్ధి కోసం పరితపించే స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో ఇప్పటికే పలు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందని, రానున్న రోజుల్లో అలంపురం గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు. పెంటపాడు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా అలంపురం గ్రామం నుండి తణుబుద్ధి రవికిరణ్ ను గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తమను అక్కున చేర్చుకున్న అలంపురం గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.

విద్యావేత్త తణుబుద్ధి భోగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలంపురం గ్రామం నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట రాజా, సజ్జా సుబ్బు, జడ్పీటీసీ కూటమి అభ్యర్థి తణుబుద్ధి రవికిరణ్, కసిరెడ్డి మధులత, కట్టుబోయిన కృష్ణప్రసాద్, మైలవరపు పెద్దబాబు, కొనగళ్ళ హరినాథ్, ముత్యాల శ్రీనివాసరావు, పారిచర్ల ప్రసాద్, పెనుమర్తి శ్రీనివాసరావు (నారాయణరావు), పాలూరి గోపాల్, చెరుకూరి సోమశేఖర్, చీర్ల అంజిరెడ్డి, ద్వారబంధం సురేష్, కోడే కాళీ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీగా అవకాశం కల్పిస్తే గూడెం మండల అభివృద్ధికి నిస్వార్ధంగా కృషి చేస్తా

## కడియద్ద మాజీ సర్పంచ్ నేకూరి కిరణ్ కుమార్

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 20 ( మీ వార్త ప్రతినిధి )** ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆదర్శ రాజకీయ నేత, జనసేన బాహుబలి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా తాను నిస్వార్థంగా పని చేస్తానని మాజీ సర్పంచ్ నేకూరి కిరణ్ కుమార్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామ సర్పంచిగా ఆయన పని చేశారు. తాడేపల్లిగూడెం మండల జడ్పిటిసి ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను అనుసరిస్తూ, ఎమ్మెల్యే బొలిశెట్టి సహకారంతో తాడేపల్లిగూడెం మండల అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తానని, ఆదర్శవంతంగా తీర్చి దిద్దటమే తన లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గతంలో 2006-2011కాలంలో కడియద్ద గ్రామ సర్పంచ్ గా పని చేసిన అనుభవంతో ప్రస్తుతం మండల స్థాయిలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే పవన్ కళ్యాణ్ లక్ష్య సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ ఆదుకునే ఆపద్బాంధవుడిగా ప్రజల హృదయాలలో స్థానం పొందిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకత్వంలో పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలంటే స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా



నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పెడన నియోజకవర్గంలో జెడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

## కృత్తివెన్ను, బంటుమిల్లి, గూడూరు మండలాల్లో అభ్యర్థుల ప్రకటన – శొంఠి నాగరాజు

**పెడన అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు నిర్ణయం,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు, కృష్ణాజిల్లా ఎలక్షన్ కమిటీ నిర్ణయం మేరకు పెడన నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించినట్లు పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఏపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ శ్రీ శొంఠి నాగరాజు తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత విస్తరించడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి లక్ష్యాలతో సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో పెడన నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించి జెడ్పీటీసీ అభ్యర్థుల వివరాలు వెల్లడించారు. కృత్తివెన్ను మండలం:శ్రీ ఉంగరాల రాంబాబు ని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు.

బంటుమిల్లి మండలం:శ్రీ కట్ట నాగేశ్వరరావు ని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు. గూడూరు మండలం:

శ్రీ మహమ్మద్ అస్లాంని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీ శొంఠి నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధుల బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ పట్ల నిబద్ధతతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్టీ శ్రేణులందరూ



Email ID: sontinagaraju66@gmail.com
Ph No :9959488555
ANDHRA PRADESH CONGRESS COMMITTEE
ANDHRA RATNA BHAVAN VIJAYAWADA - 520002
SONTI NAGARAJU
PEDANA INCHARGE
Date: 21/10/2026
పెడన నియోజకవర్గ జడ్పీటీసీ అభ్యర్థుల ప్రకటన
[illegible]
Bantumilli Road, Pedana, Krishna District - 521366, Andhra Pradesh.

సమష్టిగా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పెడన నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు పార్టీ శ్రేణుల సమన్వయంతో ముందుకు సాగుతామని శ్రీ శొంఠి నాగరాజు స్పష్టం చేశారు.

# శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద అన్న సమారాధన.

**జీలుగుమిల్లి. (మీ వార్తప్రతినిధి)** మండల కేంద్రంలో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం భవానీ మాలదారుల ఇరుముడి( కపి బంధనం) కార్యక్రమం నిర్వహించారు. ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి లడ్డు వేలంపాటలో టిడిపి మండల అధ్యక్షుడు సుంక వల్లి సాయి 16 వేల రూపాయలకు అమ్మవారి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం గ్రామంలో అమ్మవారి ఊరేగింపు మేళ తాళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు



**జి మాడుగుల న్యూస్ :** జి మాడుగుల మండల కేంద్రంలో వెలిసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి అణుపు మహోత్సవం, ఊరేగింపు ఘనంగా జరిగింది, జి మాడుగుల మండల కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా వివిధ వేషధారణలతో అలరించిన అమ్మవారు, విజయ దశమి నాడు కనకదుర్గమ్మ అమ్మవారిగా దర్శనమిచ్చి, భక్తుల పూజలను అందుకున్నారు. విజయదశమి మరుసటి రోజు అయిన బుధవారం నాడు అమ్మవారి కీ గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి చీర ,సారే, సతీసుకొని, వచ్చి మేల తాళాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో, డప్పు వాయిద్యాలతో, కోలాటాలతో, అమ్మవారిని ఊరేగింపుగా నగర పురవీధులలో తిప్పుతూ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం పెద్దలు, మహిళలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మచిలీపట్నం కానూరు పంచాయతీ కనకదుర్గమ్మ తల్లి దర్శనం అన్నసమారాధన

### కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ...





**మచిలీపట్నం అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండల కానూరు పంచాయతీ కొత్తఇండ్లు, చిన్న కానూరు గ్రామంలో జరిగిన కనకదుర్గమ్మ తల్లి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ... ఈ కార్యక్రమం లో గోపు ప్రతాప్ నరేష్ కుమార్ , గోపు నాగ మహేష్ బాబు, దివి మహేష్,జొన్నల అబ్బులు, గమిడి రాజు, సిద్దిరెడ్డి బుద్దేష్,వంకా కాశి, వంకా నందిశ్వరరావు, బోట్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు మండలంలో ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు





**రాజోలు అక్టోబర్ 21( మీ వార్త విలేఖరి రవి)** రాజోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.
శివకోటి--2 ఎంపీటీసీ: పినిశెట్టి భానులత నామినేషన్ దాఖలు చేశారు.
రాజోలు--1 ఎంపీటీసీ: బండారు సూర్య ప్రకాష్ రావు (కాశీ) గారు నామినేషన్ దాఖలు చేశారు.రాజోలు--3 ఎంపీటీసీ: యిల్లింగి మల్లికార్జునరావు గారు నామినేషన్ దాఖలు చేశారు.
నామినేషన్ల స్వీకరణ
ఈ నామినేషన్లను శ్రీ పి. భగవాన్ గారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కె. వెంకటేశ్వరరావు గారు, మల్లేశ్వరరావు గారు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యుడు డాక్టర్ వెంకటేష్ నూతన గృహంలో చోరీ

### డాక్టర్ వెంకటేష్ నివాసంలో చో?రీ

**పెడన అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** పట్టణంలో గల కాపుల వీధిలో నూతనముగా నిర్మించుకుంటున్న ఇంట్లో చోరీ.నిర్మాణంలో ఉన్న ఇంట్లో విద్యుత్ పరికరాలకు సంబంధించిన వైర్లు స్విచ్లు బోర్డులు చోరీ.వీటి విలువ సుమారు నాలుగు లక్షల వరకు ఉంటుందని ధ్రువీకరించిన వైద్యులు డాక్టర్ వెంకటేష్. బుధవారం ఉదయమే నూతన గృహం వద్దకు వెళ్లి చూసి అవాక్కయ్యామని చెబుతున్న డాక్టర్ వెంకటేష్.స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెబుతున్న వెంకటేష్.



## లలితా దేవి ఆలయంలో అంతరాలయ దర్శనానికి ప్రవేశ రుసుము

### ఇదేం విడ్డూరం అంటూ భక్తుల ఆగ్రహం

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం పట్టణంలోని జువ్వలపాలెంలో వెలసిన శ్రీ లలితా దేవి ఆలయంలో అంతరాలయ దర్శనానికి ప్రవేశ రుసుము పెట్టడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



ఆలయ దర్శనానికి వచ్చిన భక్తుల నుంచి అంతరాలయ దర్శనం పేరుతో రూ.10 టోకెన్ రుసుము వసూలు చేసేందుకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకోవడం పట్ల భక్తులు పెదవి విరుస్తున్నారు. భక్తితో వచ్చిన భక్తులు కానుకలు సమర్పించడం తప్ప, ప్రవేశ రుసుము అనేది తాడేపల్లిగూడెంలో ఏ ఆలయంలోనూ లేదని, అలాంటిది లలితా దేవి ఆలయంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అమ్మవారి దర్శనాన్ని భక్తులకు దూరం చేయడమేనని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడేపల్లిగూడెంలో పెద్ద పెద్ద దేవాలయాలు ఉన్నప్పటికీ వాటిలో ఎక్కడా ఇటువంటి రుసుముతో కూడిన టోకెన్లు లేవని, ఇక్కడ మాత్రం ఇలా చేయడం వెనుక ఉద్దేశం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడ లేని విడ్డూరం అంటూ విమర్శిస్తున్నారు. దసరా సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అంతరాలయ దర్శనానికి ప్రవేశ రుసుము నిర్ణయం పట్ల భక్తులు అసహనం వ్యక్తం చేస్తూ, ఆలయ కమిటీ వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపుకు నాయకులు కృషి చేయాలి.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతినిధి)** కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా బుట్టాయిగూడెం మండలం కొవ్వాడ లోని టీడీపీ మండలం అధ్యక్షుడు మొగపర్తి సొంబాబు నివాసంలో కూటమి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశమై అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూటమి నాయకుల బలాబలాలు, అభ్యర్థుల సామర్థ్యం, ప్రజల్లో ఉన్న ఆదరణ, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా నాయకులతో కసరత్తు చేస్తున్నారన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే ధ్యేయంగా పనిచేయాలని నాయకులకు ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి



ముఖ్య నేతలు ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, పోల్నాటి బాబ్జీ, కరాటం సాయి,గెడ్డమనగు రవికుమార్,పారేపల్లి రామారావు,శీలం వెంకటేశ్వరరావు,మెట్ట బుచ్చిరాజు,నాయుడు రామకృష్ణ గౌడ్. మొగపర్తి సోంబాబు,జయవరపు శ్రీ రామ్ మూర్తి, బొల్లిన నిర్మలా కిషోర్, చాట్రాతీ యుగంధర్ . కూటమి నాయకులు పాల్గొన్నారు..

# అనంతగిరి పిహెచ్‌సిలో దారుణం.

## వైద్యం అందక గిరిజనం విలవిల.

## డోలీ మోతలు.. 28 కిలోమీటర్ల ప్రయాణం

అనంతగిరి,అక్టోబర్ 21( మీ వార్త ) మన్యం ప్రాంతంలో గిరిజన వైద్యం రోజురోజుకూ కునారిల్లుతోంది.అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవలు పూర్తిగా పడకేసాయి. ఆసుపత్రికి వస్తే సకాలంలో వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో రోగులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సిన దుస్థితి –పురించింది.అనంతగిరి,ఎగువశోభ,బొర్రా, కొండిబ,టోకూరు పంచాయతీల పరిధిలోని వందలాది మారుమూల గిరిజన గ్రామాలకు ఈ ఆసుపత్రే ఏకైక దిక్కు.అయితే,ఇక్కడ కనీస అత్యవసర వైద్యం కూడా కరువవడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలు తీస్తున్న రోడ్డు సౌకర్యం.. డోలీల పైనే ప్రయాణం**

ఈ ప్రాంతంలోని అనేక గిరిజన గ్రామాలకు నేటికీ సరైన రహదారి సౌకర్యం లేదు.కొండ కోనల్లో, మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజనులు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా,ప్రసవ వేదన పడుతున్న గర్భిణీలు ఉన్నా ఆసుపత్రికి చేరడం ఒక పెద్ద యుద్ధమే అవుతోంది.కనీసం అంబులెన్స్ కూడా రాలేని దుర్భరమైన స్థితిలో..రోగులను తాత్కాలిక డోలీలలో (కర్రలకు దుప్పట్లు కట్టి) మోసుకుంటూ మైళ్ల దూరం





కొండ దారులు దాటి ప్రధాన రహదారికి తీసుకువస్తున్నారు.అంతగా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పిహెచ్‌సికి వస్తే, అక్కడ వైద్య సిబ్బంది దర్శనమివ్వకపోవడం గిరిజనుల పట్ల శాపంగా మారింది.

**28 కిలోమీటర్ల దూరం.. ఆటోలకై భారీ మూల్యం**

అనంతగిరి పిహెచ్‌సిలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో,ఇక్కడికి వచ్చిన రోగులను తీవ్ర నిరాశతో వెనక్కి పంపుతున్నారు.దీంతో వేరే దారి లేక రోగులు సుమారు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న శృంగవరపుకోట (ఎస్.కోట) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వెళ్లాల్సి వస్తోంది.అత్యవసర స్థితిలో ప్రైవేట్ ఆటోలను ఆశ్రయిస్తున్న పేద గిరిజనుల నుండి డ్రైవర్లు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు.ఒకవైపు అనారోగ్యం, మరోవైపు ఆర్థిక స్థోమత లేక అప్పులు చేసి మరీ ఎస్ కోట ఆసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తోందని గిరిజనులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**కలెక్టర్, ఐటీడీఏ పీఓ స్పందించాలి: గిరిజనుల డిమాండ్**

“కొండ దారుల్లో డోలీలు మోసుకుంటూ ప్రాణాలతో ఆసుపత్రికి వస్తే,ఇక్కడ డాక్టర్లు ఉండరు.మా ప్రాణాలంటే ప్రభుత్వానికి అంత చులకనా?” అని స్థానిక గిరిజన సంఘాల నాయకులు మరియు ప్రజలు తీవ్రంగా నిలదీస్తున్నారు.విధులకు గైరాజరు అవుతూ గిరిజన ప్రాణాలతో చలగాటం ఆడుతున్న వైద్యులు,సిబ్బందిపై సంబంధిత డిఎం అండ్ హెచ్ ఓ జిల్లా కలెక్టర్,మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని,అనంతగిరి పిహెచ్‌సిలో 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని ఈ ప్రాంత ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# రెండు లక్షకు పైగా ఖర్చు చేసిన వారికే టీడీపీలో ఎంపీటీసీ టికెట్?

## అరకు నియోజకవర్గంలో టికెట్ల కేటాయింపుపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి!

## కష్టపడి పార్టీ జెండా మోసిన నాయకులకు నిరాశేనా?.

**మీ వార్త అరకులోయ ప్రతినిధి,** అరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ టికెట్ల కేటాయింపు అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేస్తూ, జెండా మోస్తూ, ప్రజల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేసిన నాయకులకు టికెట్ల విషయంలో ప్రాధాన్యత దక్కడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ఎంపీటీసీ టికెట్ ఆశిస్తున్న కొందరు నాయకులు లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే, అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి టికెట్ల కేటాయింపులో తమ సామాజిక వర్గానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలు, నాయకులను పక్కనపెట్టి ఆర్థికంగా ఖర్చు





చేయగలిగిన వారికే అవకాశాలు కల్పిస్తే తమ రాజకీయ భవిష్యత్తు ఏమిటని కొందరు పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందా? లేక ఆర్థిక స్థోమత, సామాజిక వర్గ సమీకరణాలే టికెట్ల కేటాయింపులో కీలకంగా మారుతున్నాయా? అన్న ప్రశ్నలు అరకులోయ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి. అయితే, టికెట్ల కేటాయింపుపై వస్తున్న ఆరోపణలపై పార్టీ నాయకత్వం అధికారికంగా స్పందించాల్సి ఉంది. పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆశావహులు కోరుతున్నట్లు తెలుస్తోంది.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఆర్. కూర్మానాథ్

**అరకు / అనంతగిరి/డుంబ్రిగుడ, అక్టోబర్ : 21,** రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను, ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జనరల్ ఎన్నికల పరిశీలకులు ఆర్. కూర్మానాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా అనంతగిరి అరకు డుంబ్రిగూడ మండలాలు పరిశీలించారు. అనంతగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఆయన తొలుత తనిఖీ చేశారు. అనంతరం జీటీడబ్ల్యూఏ (+uబౌూ) పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని (కౌంటింగ్ సెంటర్) సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే అరకు ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను, స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డుంబ్రిగుడ మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఆయన, ఎన్నికలకు సిద్ధం చేసిన బ్యాలెట్ బాక్సులను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. తిరిగి పాడేరు పిఎంఆర్సి అతిథి గృహం చేరుకున్నారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వారి ఫోన్ నెంబర్: 7989108836, 7999111222,



ఈ పరిశీలన కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపిటిసి జనరల్ అబ్జర్వర్ లైజాన్ అధికారి, ఏడి సర్వే అధికారి ఈశ్వర్ దొర, జిల్లా టూరిజం అధికారి పట్టాసి.చలపతి, అనంతగిరి మండల ప్రత్యేక అధికారి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.ఏ స్వామి నాయుడు, మండల అభివృద్ధి అధికారి కె.ప్రభాకర్ రావు, మండల తహశీల్దార్ వీరభద్రాచారి, అరకు మండలం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏం శ్రీధర్, ఎంపీడీవో ప్రసాద్, మండల తహశీల్దార్ శ్రీధర్ రాజు, డుంబ్రిగుడ రిటర్నింగ్ అధికారి రహీం, మండల తహశీల్దార్ శంకర్రావు, మండల అభివృద్ధి అధికారి సిహెచ్ విశ్వనాథం, మూడు మండలాల స్ట్రాంగ్ రూమ్స్ ఇన్చార్జి , పాడేరు ఎస్ఎంఐ ఈ ఈ రాజేంద్ర కుమార్ , స్థానిక మండలం ఎన్నికల అధికారులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలి..



**జీలుగుమిల్లి .( మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో కూటమి నాయకులు, కార్యకర్తలు వైసీపీలో చేరినట్లు జరుగుతున్న అసత్య ప్రచారాన్ని కూటమి నేతలు తీవ్రంగా ఖండించారు. గ్రామానికి చెందిన ఒక కుటుంబం మాత్రమే వైసీపీలో చేరిందని స్పష్టం చేశారు.ఇతర గ్రామాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి చేరికలుగా చూపిస్తున్నారని ఆరోపించారు.గతంలో కూటమి తరఫున టికెట్ ఆశించారని తెలిపారు.టికెట్ దక్కకపోవడంతో కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.వైసీపీ కార్యకర్తలను కూటమి కార్యకర్తలుగా చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంపై మరోసారి తప్పుడు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు రాయి సుబ్బారావు, ఉపాధ్యక్షుడు చప్పిడి హరికృష్ణ, రాయి నరేష్, మామిళ్ల లక్ష్మణరావు, తూం ప్రసాద్, జెట్టి రాంబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కుక్కునూరు,, మండలం లో ప్రారంభమైన ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ



**కుక్కునూరు అక్టోబర్ 21 (మి వార్తా ప్రతినిధి)** కుకునూరు మండలం లో ప్రారంభమైన ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ....మండలం లోని పది ఎంపిటిసి లకు నేటి నుంచి 23 వరకు నామినేషన్ల దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపిన అధికారులు. ఉదయం నుండి మధ్యనం వరకు నాలుగు నామినేషన్లు స్వీకరించిన అధికారులు, నామినేషన్ ప్రాంతం లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం

# రౌతులపూడి మొదటి రోజు ఆరు ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు




**రౌతులపూడి అక్టోబర్ 21 :( తెలుగు రాష్ట్రం విలేఖరి )** రౌతులపూడి మండలంలో మొదటిరోజు బుధవారం 6 ఎంపీటీసీ స్థానాలకు 8 మంది అభ్యర్థులు 9 నామినేషన్లు వేశారు. రౌతులపూడి మండలంలో మందకొడిగా నామినేషన్లు మొదలయ్యాయి . మండలంలో మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలు కాగా మొదటి రోజు 8 అభ్యర్థులు 6 స్థానాలకు 9 నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి కే సూర్య బాబు తెలియజేశారు. ఎస్ అగ్రహారం అల్లు లిల్లీ కుమారి ఎంపీటీసీ అభ్యర్థిగా (జనసేన)రెండు నామినేషన్ వేయగా, ఇదే గ్రామం నుండి అల్లు దుర్గ ( బి జె పి ), రౌతులపూడి-1 వైసిపి పార్టీ అభ్యర్థిగా వాసిరెడ్డి జగన్నాథం, రాఘవపట్నం చెన్నాడ రాజ్యలక్ష్మి ( వై సి పి ), పి చామవరం బండారు ఏసుబాబు ( వై సి పి ), పి చామవరం కొండబోలు కొండబాబు ( వై సి పి ),ఎస్ పైడిపాల గొల్లు వెంకట రమణమూర్తి ( వై సి పి ), ఎస్ పైడిపాల జిగిరెడ్డి సత్తిబాబు( టి. డి. పి ), అభ్యర్థులు నామినేషన్ వేసారని ఆర్ ఒ.సూరిబాబు తెలిపారు.

# ఎన్నడూ లేనంత ప్రశాంతంగా పోలీసుల పర్యవేక్షణలో మొదటి రోజు నామినేషన్లు .



**రౌతులపూడి అక్టోబర్ 21:( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** రౌతులపూడి పోలీసు అధికారి జి వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో మండలంలో ఎంపిటీసీ అభ్యర్థుల నామినేషన్లు గతంలో మరి ఎప్పుడు లేనంత ప్రశాంత వాతావరణం లో నిర్వహించబడ్డాయి. ఆయన నామినేషన్లు జరిగే మండల పరిషత్తు కార్యాలయం వద్ద అవసరమైన చర్యలు చేపట్టారు. అభ్యర్థితోపాటు ఒకరి లేదా ఇద్దరినీ మాత్రమే అనుమతిస్తూ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నామినేషన్లు జరగడానికి తగు చర్యలను చేపట్టారు. దీనితో మండలంలో నామినేషన్లు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఆయనతోపాటు ఏ ఎస్ ఐ వెంకట అప్పారావు సిబ్బంది ఉన్నారు.

# వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు.

ప్రత్తిపాడు నియోజకవర్గం



**ఏలేశ్వరం; అక్టోబర్ 21(మీ వార్త విలేకరి):** ఏలేశ్వరం మున్సిపాలిటీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా 2, 3, 27, 28 వార్డుల నుండి బూడి సూరిబాబు, తుమ్మి విజయ్, యర్రంశెట్టి నాగబాబు, వీరబాబు, బంక రాజు, ఆటో యూనియన్ మాజీ ప్రెసిడెంట్ వసంత్ కుమార్, కొల్లి నాగేశ్వరావు, మాదేపల్లి దొరబాబు, ఇండియన్ రాజు తదితరులు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. ఏలేశ్వరం మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి బదిరెడ్డి ఆశలత గోవింద్, నాయకులు సిడగం వెంకటేశ్వరరావు, సుంకర రాంబాబు, సామంతుల సూర్యకుమార్, కోరాడ ప్రసాద్, పైల విజయ్, పేకల జాన్, దేగల చంద్రమౌళి, జువ్విన వీర్రాజు, భజంతుల లక్ష్మణరావు, సిరిపురపు రాజేష్ తదితరుల ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ప్రత్తిపాడు వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు సమక్షంలో పార్టీలో చేరిన నాయకులకు ఆయన వైసీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ఏలేశ్వరం మున్సిపాలిటీలో వైసీపీ జెండా ఎగురవేసేందుకు ఇప్పటికే పార్టీలో ఉన్న నాయకులు, పార్టీలో నూతనంగా చేరిన నాయకులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పార్టీలో నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయి వైసీపీలో చేరినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని, పెన్షన్ల విషయంలోనూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏలేశ్వరం మున్సిపాలిటీలో వైసీపీ విజయానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దత్తి రాజా,లోగీసు శేఖర్, బీశెట్టి రాజా, గొడుగు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# నామినేషన్ల వేళ ఖాకీల జులుం..!

నామినేషన్ వేళ ఉద్రిక్తత..!
పుల్లలచెరువులో ఇరుపార్టీల మధ్య తోపులాట
వైసీపీ నేతలపై లాఠీచార్జి చేశారంటూ ఆరోపణలు..
రోడ్డుపై ధర్నాకు దిగిన నాయకులు, కార్యకర్తలు





**పుల్లలచెరువు, అక్టోబర్ 21 ( మీ వార్త )** పుల్లలచెరువు మండల కేంద్రంలో నామినేషన్ల దాఖలు సందర్భంగా బుధవారం నాడు ఇరుపార్టీల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అది కాస్తా తోపులాటకు దారితీసింది. దీంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు ఆరోపించాయి. పోలీసుల తీరుపై వైసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన తమ పార్టీ నాయకులను అడ్డుకున్నారని, ఈ వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు ఆరోపించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, మరో పార్టీ నాయకులు, కార్యకర్తలపై కఠినంగా ప్రవర్తిస్తున్నారనే అభిప్రాయాన్ని కొందరు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులకు పోలీసులు మద్దతుగా వ్యవహరిస్తున్నారంటూ వైసీపీ శ్రేణులు విమర్శలు గుప్పించాయి. అయితే, ఈ ఆరోపణలపై పోలీసుల వివరణ తెలియాల్సి ఉంది.
రోడ్డుపై బైఠాయించి నిరసన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జి చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు రోడ్డుపై ధర్నాకు దిగారు. పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "పోలీసులు నశించాలి.. పోలీసుల జులుం నశించాలి" అంటూ నినదిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో మండల కేంద్రంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందని వైసీపీ నాయకులు పేర్కొంటున్నారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన పోలీసులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని,
ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు, వారి మద్దతుదారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతోపాటు, శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

## విజయదశమి సందర్భంగా ఆలమూరు షిరిడి సాయిబాబా ఆలయం వద్ద జరిగిన ది
## అన్నసమారాధనలో పాల్గొన్న ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 21** విజయదశమి సందర్భంగా మంగళవారం మండల కేంద్రం ఆలమూరులో మెయిన్ రోడ్ లో బస్టాండు సెంటర్ సమీపంలో ఉన్న షిర్డీ సాయిబాబావారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.విజయదశమి సందర్భంగా ఉదయం నుంచే ఆలయ అర్చకులు నరసింహాచార్యులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండి సాయిబాబాను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా బాబా వారి ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిగినది. ఈ అన్నసమారాధనకు సుమారు 800 మంది వరకు విచ్చేసి బాబా వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ అన్న సమారాధన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు గారి అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఎంతో మహిమ గల దేవుడని, షిరిడిలో ఉన్న బాబా వారి విగ్రహం, ఆలమూరులో ఉన్న బాబా వారి విగ్రహం ఒకే విధంగా ఉంటాయని, దేశంలో ఈ రెండే విగ్రహాలు ఒకే రకంగా, ఒకే విధంగా ఉండటం ప్రత్యేకం అని ఆయన అన్నారు. అలాగే భక్తులు ఇచ్చిన విరాళాలతోనే ఈ భారీ అన్నసమారాధన విజయవంతంగా జరిగినదని, దీనికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున ఆలయకమిటీ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు డాక్టర్ చల్లా అన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమంలో ఆలయకమిటీ గౌరవ అధ్యక్షులు వంటిపల్లి పాపారావు గారు, కమిటీ సభ్యులు నార్కెడిమిల్లి వెంకన్నబాబు, రామానుజుల శేషగిరిరావు,చిలకమర్తి వాసు,ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి సాయిబాబు,కాలా అప్పారావు,శిరిగినీడి పట్టాభి,పూల శివ,వెంపల సత్తిబాబు,తాకాసి ఏసు,చల్లా వెంకటేశ్వర్రావు, చల్లా సత్తిబాబు, చల్లా సూరిబాబు,కడియాల సాయిబాబు,తోరాటి శివ,తమ్మిరెడ్డి సత్యనారాయణ,సామంతుల నాని,వెత్సా శ్రీనివాస్, ఎరుకొండ గణేష్,నార్గని సెంథిల్ కుమార్,అనేక మంది భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అమలాపురం రూరల్ మండలంలో కీలక తీర్మానం

రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా లింగోలు పండు గారి పేరు ఏకగ్రీవంగా ఆమోదం



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 21** జనసేన పార్టీ అమలాపురం రూరల్ మండల సమావేశం మాజీ మండలాధ్యక్షుడు శ్రీ లింగోలు అన్నవరం (పండు) గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రూరల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ అభ్యర్థుల ఎంపికతో పాటు, పార్టీ బలంగా ఉన్న స్థానాలను గుర్తించడం, ఆయా స్థానాల్లో పోటీకి సంబంధించిన వ్యూహాలపై సమావేశంలో చర్చించారు. గతంలో పార్టీ పోటీ చేసిన స్థానాలతో పాటు, ప్రస్తుతం పార్టీకి ప్రజాదరణ ఉన్న ఇతర స్థానాలను కూడా గుర్తించి, ఆ వివరాలను అమలాపురం అసెంబ్లీ సమన్వయ కమిటీకి తెలియజేయాలని నిర్ణయించారు.ఎంపీపీ అభ్యర్థిగా లింగోలు పండు గారి పేరు ఏకగ్రీవంగా ఆమోదం అమలాపురం రూరల్ మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించబడిన నేపథ్యంలో, జనసేన పార్టీ తరఫున ఎంపీపీ అభ్యర్థిగా మాజీ మండలాధ్యక్షుడు శ్రీ లింగోలు పండు గారి పేరును సమావేశంలో

## పాయకరావుపేట 7 వ సెగ్మెంట్ ఎంపిటిసి కూటమి అభ్యర్థిగా విలియం కేరి నామినేషన్ దాఖలు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 21 :** ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పాయకరావుపేట 7 వ సెగ్మెంట్ ఎంపిటిసి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీకి చెందిన రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి నామినేషన్ దాఖలు చేశారు. ముఖ్య నాయకులతో కలిసి భారీ ఊరేగింపుతో మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె శ్రీరాములకు నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా పల్లా విలియం కేరి మాట్లాడుతూ... రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో పాయకరావుపేట 7 వ సెగ్మెంట్ ఎంపిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఏడవ సెగ్మెంట్లోని ఓటర్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, పాండురంగ స్వామి దేవస్థానం చైర్మన్ మజ్జూరి నారాయణరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, శ్రీరాంపురం పిఎసిఎస్ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాసరావు, బొంది కాశీ విశ్వనాథ్, పెదిరెడ్డి శ్రీను, గూటూరు శ్రీనివాసరావు, మల్లపురెడ్డి రమాకుమారి, జూరెడ్డి ప్రసాద్, మలిపెద్ది వెంకటరమణ, ఆచంట దొర, గొల్లపల్లి నాగు, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మంగవరం ఎంపిటిసి అభ్యర్థిగా రాజేష్ ఖన్నా నామినేషన్ దాఖలు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 21 :** మండలంలోని మంగవరం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థిగా దేవరపు రాజేష్ ఖన్నా బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రాజేష్ ఖన్నా వైసిపి పంచాయితీ రాజ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. గతంలో పాయకరావుపేట పిఎసిఎస్ అధ్యక్షులుగా పని చేశారు. రాజేష్ ఖన్నా బుధవారం ఉదయం వైసిపి నాయకులతో కలిసి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె శ్రీరాములకు నామినేషన్ అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... మంగవరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేస్తానని అన్నారు. తన తండ్రి దేవరపు రాయుడు మంగవరం గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన ఆశయాలకు అనుగుణంగా మంగవరం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మంగవరం ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వంగలపూడి రామారావు, పెనుముచ్చు నాగేశ్వరరావు, దేవవరపు రమణారావు, సూరకాసుల అన్నవరం, కోనే పుత్ర రావు, మాటూరి చక్రధర రావు తదితరులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామ ఎంపీటీసీ 2 గా డాక్టర్ ఎం.రాంబాబు నామినేషన్ దాఖలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఈరోజు నుంచి ఎంపీటీసీ జడ్పిటిసి నామినేషన్లు మొదలవడంతో ఈరోజు రామచంద్రపురం మండలం లో ద్రాక్షారామ 2 ఎంపీటీసీగా ద్రాక్షారామకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.రాంబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ద్రాక్షారామంలో 36 సంవత్సరాల నుంచి వైద్య వృత్తి లో ఉండి ప్రజలకు ఎంతో సేవ చేశానని నా సేవలు గుర్తించి ఎన్.డి.ఏ కూటమి నాకు ఎంపీటీసీగా జనసేన అభ్యర్థిగా అవకాశం కల్పించిన రామచంద్రపురం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కు మంత్రి వాసంశెట్టి సుభాష్ కు వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు. అలాగే ద్రాక్షారామ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ సేవల కొరకు ఎంపీటీసీగా మీ ముందుకు వస్తున్నానని నన్ను ఆదరించి నా విజయానికి తోడ్పడతారని నా పార్టీ గుర్తు గ్లాసు కి ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. రానున్న కాలంలో ప్రజలకు మరింత దగ్గరగా ఉండి అన్ని విధాల సహకారాలు అందిస్తానని ప్రజాసేవకు మరింత చేరువుగా ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాసాహేబుపేట ఎంపిటిసి అభ్యర్థినిగా కొంతం చక్రవేణి నామినేషన్ దాఖలు



పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 21 : మండలంలోని మాసాహేబుపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థినిగా కొంతం చక్రవేణి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ ముఖ్య నాయకులతో మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుని అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె శ్రీరాములుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చక్రవేణి మాట్లాడుతూ... మాసాహేబుపేట ఓటర్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు (దొంగబాబు), మాజీ సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి,
మాజీ ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా నాగేశ్వరావు, కొంతం వరలక్ష్మి, కొంతం జలగనికి, కంకిపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**తాడేపల్లిగూడెం అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** జిల్లాలో పరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 7,500 మంది పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 28న నరసాపురం, ఆకివీడు ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు, నవంబర్ 3న పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యరావు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఏ.వి. సూరిబాబు, ఎం. ప్రభాకర్, సహాయ రిటర్నింగ్ అధికారి వి. చంద్రశేఖరం, తహసీల్దార్లు ఎం. సునీల్ కుమార్,వై.రవికుమార్, పెంటపాడు ఎంపీడీవో ముప్పిడి వెంకటేశు సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో జాయిన్ అయిన నాయకులు



**మామిడికుదురు అక్టోబర్ 21(మీ వార్త విలేఖరి రవి)** లూటుకుర్రు గ్రామంలో దాకే నవీన్, తాడి ప్రశాంత్ దంపతులను జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మామిడి కుదురు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజ, గ్రామ మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు, శ్రీమతి తాడి ప్రశాంత్ గారిని లూటుకుర్రు ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రకటించటం జరిగింది,ఈ కార్యక్రమంలో, ఆదుర్రు మాజీ సర్పంచ్ బల్ల శ్రీనివాస్, జనసేన నాయకులు వీళ్ళ సుబ్బారావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పినిశెట్టి శేఖర్, అడబాల చిన్ని, మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కోరుకొండలో మొదటి రోజు 8ఎంపీటీసీస్థానాలఅభ్యర్థులు నామినేషన్లు దాఖలు



**కోరుకొండ అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటిరోజు ఎంపీటీసీ నామినేషన్ల పర్వం సాఫీగా జరిగింది.మండలంలోని ఆరుగ్రామాలకుసంబంధించి 8 స్థానాలకు ఎంపీటీసీ స్థానాల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వారిలో కోటి గ్రామానికి చెందిన 1)నండూరి పూజిత వైఫ్ ఆఫ్ ఆంజనేయులు, కోటి (జనసేన పార్టీ) ప్రతిపాదించినవారు అడపా వీరబాబు (టిడిపి ), 2)తెల్గగంశెట్టి మధుసూదన్ రావు కోరుకొండ కొత్తూరు ( వైఎస్సార్ సీపీ ) ప్రతిపాదకులు మద్రివాడ నాగిరెడ్డి, 3)పెన్నాడ సుమ కోరుకొండ రామాలయం వీధి( వైఎస్ఆర్సిపి ) ప్రతిపాదకులు వానా కాలపు తాతబ్బాయి,4) కొల్లం వెంకటేశులు నిడిగట్ల (బహుజన్ సమాజ్ పార్టీ ) ప్రతిపాదకులు కొల్లాటి అబ్బులు, 5) మోకమాటి సుజాత జంబుపట్నం ప్రతిపాదకులు ఉల్లి పట్టాభి రామన్న (వైఎస్ఆర్సిపి ) 6) మోకమాటి బేబీ (వైఎస్ఆర్సిపి ) జంబుపట్నం ప్రతిపాదకులు మోకమాటి అనిల్ కుమార్ 7) చింతపల్లి సంగీత కాపవరం (తెలుగుదేశం పార్టీ) ప్రతిపాదకులు వల్లేపల్లి దుర్గారావు, 8) గోవాడ పద్మావతి కాపవరం( తెలుగుదేశం పార్టీ) ప్రతిపాదకులు నల్లలదేవి. ఎనిమిది మంది నామినేషన్ వేశారని రిటర్నింగ్ అధికారి దేవరకొండ శ్రీనివాసరావు, ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి అశోక్ కుమార్ ఉన్నారు.నామినేషన్ల పర్వం ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి సూచనలతో, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి విఎస్ మూర్తి పర్యవేక్షణలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ శివాజీ ఆధ్వర్యంలో స్థానిక సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి ఏవరు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకుతావియ్యకుండా పర్యవేక్షించారు.

## సర్కిలపేట సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సత్సంగం -- భజన కార్యక్రమం

### విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా



**మచిలీపట్నం, అక్టోబర్ 21(మీ వార్త ప్రతినిధి)** బుధవారం రాత్రి 7 గంటలకు సర్కిలపేటలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో సత్సంగం, భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22 మంది మహిళలు పాల్గొని భక్తి గీతాలు, భజనలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ అమ్మవారికి సమర్పించిన నూతన వస్త్రాలను లక్కీ డ్రా ద్వారా ఎంపికైన శ్రీమతి యశోద, శ్రీమతి గీత పార్వతికి ఆలయ ధర్మకర్త శ్రీమతి యశోదర చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, అయ్యప్ప, శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.భజన కార్యక్రమాల ద్వారా భక్తిభావాన్ని పెంపొందించడం, మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, ధార్మిక చైతన్యాన్ని విస్తరించడం, సమాజంలో ఐక్యతతో పాటు సామాజిక సమరసతను బలోపేతం చేయడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం
జిల్లా కార్యాలయ ప్రముఖ్ విశ్వ హిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కివ్వాక, మారేడుబాక గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**కుక్కునూరు, వేలేరుపాడు అక్టోబర్ 21 (మి వార్తా ప్రతినిధి)**



ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివకిశోర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, సజావుగా నిర్వహించేందుకు కుక్కునూరు మండలంలోని కివ్వాక మరియు మారేడుబాక గ్రామాల్లో ఈరోజు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. కుక్కునూరు మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో పాటు గతంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉన్న నేపథ్యంలో, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు మరియు జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించి, ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.కుక్కునూరు, వేలేరుపాడు మండలాల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీసు నిఘా మరియు భద్రతా చర్యలు కొనసాగుతాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరడమైనది.
కుక్కునూరు పోలీస్ స్టేషన్, ఏలూరు జిల్లా

## తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మొదటిరోజు 39 నామినేషన్లు దాఖలు

**తాడేపల్లిగూడెం అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. మొదటి రోజు మొత్తం 39 నామినేషన్లు దాఖలయ్యాయి. తాడేపల్లిగూడెం మండలంలో 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వైఎస్ఆర్సీపీ 16, జనసేన 01 వచ్చాయి. పెంటపాడు మండలంలో 22 మంది నామినేషన్లు దాఖలు చేయగా, వైఎస్ఆర్సీపీ 1, జనసేన 07, టీడీపీ 01 వచ్చాయి. జడ్పిటిసి స్థానాలకు కూటమి అభ్యర్థిగా తనుబుద్ధి రవికిరణ్, వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా నల్లమిల్లి అంజిరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు.

## స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం:



**జీలుగుమిల్లి . (మీ వార్త ప్రతినిధి)** జీలుగుమిల్లి మండలంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభమైనాయి, జీలుగుమిల్లి మండలంలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు, జరిగే ఎన్నికల్లో భాగంగా నామినేషన్ , మొదటి రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులు, రాసన్నగూడెం, వీరంకి నాగమణి, అంకన్న గూడెం ఎండి షామీర్ భాష, దర్భ గూడెం, సున్నం ఉషారాణి, తాటి ఆకులగూడెం, మామిళ్ళ మీనాక్షి, వంకవారి గూడెం కురసం వెంకటలక్ష్మి, ములగలంపల్లి, జిన్నికుమారి, వీరితోపాటు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీటీసీ అభ్యర్థులు, జీలుగుమిల్లి ప్రసాద్, దర్భ గూడెం, ఊక సూర్య చంద్ర, నామినేషన్ దాఖలు చేయడం జరిగింది,

## తల్లాడలో ఎమ్మెల్సీ అభ్యర్థి షఫీ ఉల్లా ప్రచారం..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.21.10.2026** సన్మానించిన ముస్లిం మత పెద్దలు ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ షఫీ ఉల్లా బుధవారం తల్లాడలో ప్రచారం నిర్వహించారు. తల్లాడ పట్టణంలో పలువురు పట్టబద్రులను కలిసి ఎన్నికల్లో తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక వాలీబాలు కోర్టులో ఆయనను పలువురు క్రీడాకారులు, ముస్లిం మత పెద్దలు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు కలిసేందుకు తల్లాడకు వచ్చినట్లు వివరించారు. తనను ఆదరించి గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, ఎండి బహుదూర్, చల్లా వెంకట్, గుజ్జు వెంకటేశ్వర్లు, సంఘసాని శ్రీను, తోట సంపత్, ఖజామియా, షేక్ మేహ రాజ్, యాకోబు,అరుణ్, శ్రీకాంత్,ముస్తఫా, యాసిన్, దాదా, అక్బర్, మదర, రఫీ, మనోజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భవానీ భక్తులకు ఘనంగా అల్పాహార పంపిణీ.

జర్నలిస్టు మురా రాజశేఖర్ ఆర్థిక సహకారం.

వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



**ఏలేశ్వరం: అక్టోబర్ 21( మీ వార్త విలేఖరి)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం పట్టణంలోని చైతన్యనగర్ కాలనీలో మంగళవారం సాయంత్రం భవానీ భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివేకానంద సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మురా రాజశేఖర్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా అన్నదానం అత్యంత పవిత్రమైనదని, మానవసేవే మాధవసేవ అనే భావనతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భవానీ భక్తుల సేవ కోసం ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించిన జర్నలిస్టు మురా రాజశేఖర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ఆయన కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు, భవానీ దీక్షాపరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శన



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 21 :** మండలంలో ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ప్రదర్శించారు. రిటర్నింగ్ అధికారి కె శ్రీరాములు ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ను కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నోటిఫికేషన్లో పేర్కొన్న ఎన్నికల నిబంధనలు, నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన వివరాలు, ఎన్నికల షెడ్యూల్ను పరిశీలించేందుకు ఈ ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికలకు సంబంధించిన మార్గదర్శకాలను అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో శరత్ బాబు, ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, డిప్యూటీ ఎంపిడిఓ వై వి సత్యనారాయణ పాల్గొన్నారు.

## తల్లాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుక..



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.21.10.2026** తల్లాడ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కోట మైసమ్మ తల్లి దేవాలయంలో బోనాలు ఎత్తుకొని ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి యాటపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు చల్లా ఏడుకొండలు, చల్లా ఆంజనేయులు, చల్లా కృష్ణ, బొత్తుల యాలాద్రి, తమ్మి చెట్టు చిన్న రాములు, తమ్మి చెట్టు పుల్లయ్య, చల్ల నాగులు, తమ్మి చెట్టు కృష్ణ, చల్లయి డైవర్ కృష్ణ, చల్ల నాగేశ్వరరావు, తమ్మి చెట్టు వెంకటేశ్వర్లు,చల్ల నరసింహారావు, చల్ల నరేష్, రాము నాగరాజు పాల్గొన్నారు.

# అక్రమ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం

**చింతూరు సబ్ డివిజన్‌లో 16 కేసులు నమోదు**

**69.53 లీటర్ల మద్యం, నాటుసారా స్వాధీనం**

**ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం**

**ఎటపాక, అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమంగా మద్యం రవాణా, నిల్వ, పంపిణీ చేసే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చింతూరు సబ్ డివిజన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ నెలలో ఇప్పటివరకు మొత్తం 16 కేసులు నమోదు చేసి, 69.53 లీటర్ల మద్యం, నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు చింతూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని ఉదయ పావని తెలిపారు. పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎటపాక, వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు, మోతుగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమ మద్యం నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆమె వెల్లడించారు. ఈ నెలలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో ఏపీ ఎక్సైజ్ చట్టం కింద 15 కేసులు నమోదు చేసి, 59.53 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.29,657గా అంచనా వేశారు. అదేవిధంగా ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఏపీ ప్రొహిబిషన్ చట్టం కింద మరో కేసు నమోదు చేసి, 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.4 వేలుగా పేర్కొన్నారు. మొత్తం 16 కేసుల్లో రూ.33,657 విలువైన 69.53 లీటర్ల మద్యం, నాటుసారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో కింగ్‌ఫిషర్ బీర్, ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ, బిస్నీస్ సూపర్ ఫైన్ విస్కీ, మాన్షన్ హౌస్ బ్రాందీ తదితర బ్రాండ్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు మద్యం పంపిణీ చేయడం చట్టరీత్యా నేరమని డిఎస్పి ఉదయ పావని హెచ్చరించారు. అక్రమ మద్యం రవాణా, నిల్వ, విక్రయాలు, నాటుసారా తయారీ, పంపిణీకి పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు సబ్ డివిజన్



పరిధిలో తనిఖీలు, వాహనాల పరిశీలన, నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. అక్రమ మద్యం లేదా నాటుసారాకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే డయల్ 112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఆమె కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వేలేరు ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థిగా తాళ్లూరు సురేష్ నామినేషన్

**కుకునూరు అక్టోబర్ 21 (మి వార్తా ప్రతినిధి)** :మండలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేలేరు ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాళ్లూరు సురేష్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో మండలంలో రాజకీయ సందడి నెలకొంది. ఈ క్రమంలో వేలేరు ఎంపీటీసీ స్థానంపై టీడీపీ ప్రత్యేక దృష్టి సారించింది.తాళ్లూరు సురేష్‌కు వేలేరు ప్రాంత ప్రజల్లో మంచి అభిమానం, ఆదరణ ఉందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటంతో పాటు, టీడీపీలో మంచి పేరున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉందని చెబుతున్నారు. స్థానిక సమస్యలపై అవగాహన, ప్రజలతో మమేకమయ్యే స్వభావం ఆయనకు అనుకూలంగా మారుతాయని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వేలేరు ఎంపీటీసీ స్థానంలో సురేష్ అభ్యర్థిత్వం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు భావిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల మద్దతును కూడగట్టి, ఓటర్లను కలుసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ వర్గాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. స్థానికంగా ఆయనకు ఉన్న పరిచయాలు, పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ ఎన్నికల్లో కలిసివస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో తాళ్లూరు సురేష్ సునాయాసంగా విజయం సాధిస్తారని టీడీపీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఎన్నికల ప్రచారం ఊపందుకున్న తర్వాత ఓటర్ల మద్దతు ఏ విధంగా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది. వేలేరు ఎంపీటీసీ స్థానంలో ఎన్నికల పోటీ ఎలా సాగుతుంది, ప్రజలు ఎవరికి పట్టం కడతారన్నది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.



# సత్యవాడ గ్రామం ఎంపీటీసీ అభ్యర్థిగా సిరగం గంగాభవాని నామినేషన్లు దాఖలు చేశారు

**రామచంద్రపురం నియోజకవర్గం కే గంగవరం (మీ వార్తా ప్రతినిధి** అక్టోబర్ 21)మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సత్యవాడ గ్రామం ఎంపీటీసీ అభ్యర్థిగా సిరగం గంగాభవాని ఎ/శీ వీరబాబు ఈరోజు జనసేన పార్టీ తరపున నామినేషన్ వేయడం జరిగింది.సత్యవాడ గ్రామ జనసేన నాయకుల ఆహ్వానం మేరకు జనసేన, టిడిపి, బిజెపి కూటమి తరపున నామినేషన్లు వేస్తున్న సందర్భంగా సత్యవాడ గ్రామం జనసేన నాయకులు, జనసైనికులు, కూటమి(జనసేన టిడిపి బిజెపి) నాయకులు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సచివాడ గ్రామ జనసేన నాయకులకు కూటమి నాయకులకు సిరగం గంగాభవాని వీరబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు ఈ సందర్భంగా జిల్లా జనసేన పార్టీ నిర్వాహక దళ్ కమిటీ సభ్యులు రాంబాబు నాయుడు రామచంద్రపురం నియోజకవర్గం నిర్వాహక దళ్ మెంబర్ గరగ వీరబాబు సత్యవాడ గ్రామ ప్రజలు, గంగవరం మండలం జనసేన, టిడిపి, బిజెపి, కూటమి మండల నాయకులు, మరియు ఇతర కూటమి నాయకులతో కలిసి నామినేషన్ల పర్యవేక్షణ కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు నాయుడు మాట్లాడుతూ



గంగవరం మండలం కుడుపూరు, దంగేరు గ్రామ ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అక్కడి జనసైనికులు కోరిక మేరకు వీూజ జనసేన పార్టీ కేటాయించాలని సెంట్రల్ ఆఫీస్ వారికి తెలియజేయడం జరిగింది. జనసేన పార్టీ సెంట్రల్ ఆఫీస్ కమిటీ వారు ఈ రోజు కాల్ చేయడం జరిగింది... కుడుపూరు గ్రామ, నియోజకవర్గ వారీగా డాటా జనసేన పార్టీ వారికి అందజేయడం జరిగింది.. మన రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడెక్కడ జనసేన పార్టీ బలంగా ఉందో అక్కడ ఖచ్చితంగా జనసేన పార్టీ పోటీ చేసే విధంగా ప్రయత్నం చేయాలని మన జనసేన పార్టీ అధిష్టానం వారికి తెలియజేయడం జరిగింది అన్నారు. సత్యవాడ గ్రామ ఎంపీటీసీ అభ్యర్థిని జనసైనికులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు....






# నీలాద్రిపురం లో ఘనంగా దసరా అన్న సమారాధన



**తాడేపల్లిగూడెం అక్టోబర్ 21 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురం దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి వారి ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న ఉమాదేవి ఆలయం వద్ద దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొడవటీ ఈశ్వరరావు, సభ్యులు పాకల పార్టీ రత్నాజీ, కొడవటి కళ్యాణ చక్రవర్తి, గ్రామ పెద్దల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో దాకే నవీన్,



తాడి ప్రశాంత్ దంపతులను జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి హ్వానిస్తున్న మామిడి కుదురు మండల జనసేన పార్టీ అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజ గారు, గ్రామ మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు గారు శ్రీమతి తాడి ప్రశాంత్ గారిని లూటుకుర్రు ఎంపీటీసీ అభ్యర్థిగా ప్రకటించటం జరిగింది, ఈ కార్యక్రమంలో, ఆదుర్రు మాజీ సర్పంచ్ బల్ల శ్రీనివాస్, జనసేన నాయకులు వీళ్ళ సుబ్బారావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పినిశెట్టి శేఖర్, అడబాల చిన్ని, మరియు ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# *రామచంద్రపురం మండల జడ్పీటీసీ నామినేషన్ దాఖలు చేసిన టేకుమూడి సుజాత.*



**రామచంద్రపురం మండలం (మీ వార్తా ప్రతినిధి అక్టోబర్ 21) :-** రామచంద్రపురం మండల జడ్పిటిసి అభ్యర్థిగా బీసీ మహిళ కేటాయింపులో భాగంగా ద్రాక్షారామ టేకుముడి సుజాత ఎ/శీ టేకుమూడు సత్యనారాయణ కు ఆకాశం కల్పించడంతో భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలు ప్రక్రియకు బయలుదేరారు ముందుగా ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అభ్యర్థి సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన మంత్రి సుభాష్ సత్యం ఫౌండేషన్ వాసనశెట్టి సత్యం మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ కు నిత్యము రుణపడి ఉంటామని అంతేకాకుండా ప్రజలు మాపై ఉంచిన నమ్మకం కు నిత్యము అందుబాటులో ఉంటూ మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి పనిచేస్తామని అన్నారు అనంతరం పాదయాత్రగా నామినేషన్ దాఖలు ప్రక్రియకు కొనసాగారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టాలి...

**రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా కృషి చేయాలి**



**సూర్యాపేట :** ౦౦వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.కొత్తగూడెంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వచ్చే నెల 6వ తేదీ వరకు కొనసాగనున్న

# భోగి' సినిమా నుంచి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటే సాంగ్

చార్మింగ్ స్టార్ శర్వా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల మనసులు గెలుచుకుంటోంది. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం 1960ల ప్రారంభంలో మహారాష్ట్ర?ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంలో సాగుతుంది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా, లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. గ్రామీణ సంప్రదాయాలు, మానవ సంబంధాలు, సామాజిక పరిస్థితులతో ముడిపడిన సహజమైన పల్లెటూరి ప్రపంచాన్ని ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి ఆసక్తిని రేకెత్తించగా, తొలి పాట 'ఎగిలివారంగ' సినిమాలోని పల్లె వాతావరణంతో కూడిన సంగీత ప్రపంచాన్ని పరిచయం చేసింది. దసరాకు ఒక రోజు ముందు మేకర్స్ ఈ సినిమా నుంచి రెండో పాట 'అన్నయ్య పానం' ను విడుదల చేశారు. ఐదుగురు చెల్లెళ్లపై ఒక అన్నయ్య చూపించే నిస్వార్థమైన ప్రేమ, ఆప్యాయతలను హృద్యంగా ఆవిష్కరించే ఈ పాటతో పాటు, ప్రధాన జంట ప్రేమకథకు సంబంధించిన కొన్ని అందమైన క్షణాలను కూడా చూపించారు. పల్లెటూరి మట్టి వాసనతో కూడిన పాటలను అందించడంలో ప్రత్యేకత కలిగిన సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ పాటను మనసు ఆకట్టుకునేల స్వరపరిచారు.భావోద్వేగాల లోతుతో సాగే ఈ మెలోడీ వినగానే ఆకట్టుకుంటుంది. ఆస్కార్ విజేత, గీత రచయిత చంద్రబోస్ సాహిత్యంతో పాటకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనురాగం, త్యాగం, విడదీయలేని అనుబంధాన్ని తన సాహిత్యంలో అందంగా ఆవిష్కరించారు.

సింగర్ శ్రీకృష్ణ తన వోకల్స్ తో ఈ పాటకు ప్రాణం పోశారు. ఆయన వాయిస్ పాటలోని భావోద్వేగాలను మరింత పెంచుతుంది. కథలోని రొమాంటిక్ కోణాన్ని కూడా ఈ పాట ఆవిష్కరిస్తుంది. శర్వా, అనుపమ పరమేశ్వరన్ పాత్రల మధ్య కెమిస్ట్రీని అందంగా చూపించారు. అనీ మాస్టర్ కొరియోగ్రఫీ పాటలోని భావానికి చక్కగా సరిపోగా, సహజమైన పల్లెటూరి వాతావరణం, ఆప్యాయతతో కూడిన కుటుంబ సన్నివేశాలు విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి.

పల్లెటూరి యువకుడిగా శర్వా తన సహజమైన లుక్‌తో ఆకట్టుకున్నారు. నిజాయితీతో కూడిన నటనతో తన పాత్రకు భావోద్వేగాల లోతును జోడించారు. పాటలో ప్రధానంగా కనిపించే అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఆయన నటన మరింత సహజత్వాన్ని తీసుకొచ్చింది. పల్లెటూరి అమ్మాయిగా అనుపమ పరమేశ్వరన్ అందంగా ఆకట్టుకున్నారు. అద్భుతమైన నటన, మనసును తాకే సాహిత్యం, అందమైన విజువల్స్ కలగలిసి ఈ పాటను 'భోగి' సంగీత ప్రయాణంలో గుర్తుండిపోయే పాటగా నిలబెట్టాయి. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్‌తో పాటు డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. కిశోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నారు. నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి





## 'ఆది రుద్ర' సినిమా పోస్టర్ మోషన్ వీడియో రిలీజ్

ఆది సాయికుమార్ హీరోగా త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రంతో ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. దైవిక , అతీంద్రియ రహస్యాలు, ఉత్కంఠభరితమైన సస్పెన్స్ కలగలిసిన కథాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రశాంత్ జి. రుద్రప్ప నిర్మిస్తున్న ఈ చిత్రానికి నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమాకు పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటిస్తూ ఆకట్టుకునే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి 'ఆది రుద్ర' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో ఆది సాయికుమార్ త్రిశూలం పట్టుకుని, వెనక్కి తిరిగి నిలబడిన తీరు ఆకట్టుకుంటోంది. లో యాంగిల్‌లో రూపొందించిన ఈ కంపోజిషన్ ఆయన ఇంటెన్స్ ప్రజెన్స్ మరింత ప్రభావవంతంగా చూపిస్తోంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే భారీ పర్వతాకార నిర్మాణంపై దుర్గామాత రూపం దర్శనమిస్తోంది. మరోవైపు, వెలుగుతున్న కాగడాలు పట్టుకున్న భారీ జనసమూహం వృత్తాకారంలో ఉన్న యజ్ఞస్థలాన్ని చుట్టుముట్టిన దృశ్యాలు పోస్టర్‌కు మరింత మిస్టరీని జోడిస్తున్నాయి. మనిషికి, అతీంద్రియ ప్రపంచం పథ్యంలో ఈ కథ సాగనుందనే ఆసక్తిని ఈ విజువల్స్ కలిగిస్తున్నాయి. 1960ల నుంచి 1990ల మధ్య కాలంలో జరిగే కథతో 'ఆది రుద్ర' తెరకెక్కుతోంది. ఈ ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యం సినిమాలోని పాత్రలు, విజువల్ స్టైల్, ఆ కాలం నాటి వాతావరణాన్ని మళ్లీ సృష్టిస్తూ, ఆసక్తికరమైన దైవిక రహస్యాన్ని మిళితం చేసి ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించాలనేది మేకర్స్ లక్ష్యం. ఈ చిత్రానికి ఏజే శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. 'కాంతార', 'విరూపాక్ష', 'మంగళవారం', తమిళ బ్లాక్‌బస్టర్ 'మహారాజా' చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మోషన్ వీడియోకు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డివైన్ వైబ్ ను అద్భుతంగా ఆవిష్కరిస్తోంది.






## 30న వస్తున్న 'ఆదర్శ కుటుంబం'

అగ్ర హీరో వెంకటేష్ అంటేనే కుటుంబ కథా చిత్రాలకు పెట్టింది పేరు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దాదాపు ఇరవైఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఆదర్శ కుటుంబం-హౌస్ నంబర్ 47 (ఏకే 47)'. కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు, హాస్యం, యాక్షన్ కలబోతగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం బుధవారం ప్రకటించింది. ఈ నెల 30న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే సంపూర్ణ వినోదాత్మక చిత్రమిదని మేకర్స్ తెలిపారు. శ్రీనిధిశెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నిర్మాత: ఎస్.రాధాకృష్ణ (చినబాబు), సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: త్రివిక్రమ్ శ్రీనివాస్

## దుష్ట శిక్షణలో కనకదుర్గ

నిధి అన్వేషణ ప్రధాన ఇతివృత్తంగా రూపొందిస్తున్న చిత్రం 'సన్ ఆఫ్ కనకదుర్గమ్మ'. లయ, అనురూప్ కటారి, ఆకాంక్ష త్యాగరాజన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి దుర్గ ఫణిందర్ దర్శకుడు. దసరా సందర్భంగా ఈ సినిమా స్పెషల్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాతలు అశ్వనీదత్, స్వప్నదత్ విడుదల చేశారు. ఇందులో నటి లయ అమ్మవారి అవతారంలో శక్తివంతంగా కనిపిస్తున్నారు. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్స్, యాక్షన్ ఘట్టాలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తాయని, దుష్టశిక్షణ గావించే అమ్మవారి అవతారంలో లయ కనిపించే సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తాయని చిత్రబృందం పేర్కొన్నది. ఈ చిత్రానికి సంగీతం: శశిధర్ లంక, కథ: కాకర్ల గోవర్ధన రావు, నిర్మాతలు: వాణి శంకర్, తిలోత్తమ, దర్శకత్వం: దుర్గ ఫణిందర్ లంక.

